# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 27, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




మహా త్రిపుర సుందరిగా శ్రీ భద్రకాళి అమ్మవారు

అలంకరణ ఐదవ రోజుకు చేరుకున్న శరన్నవరాత్రులు

2లో





# భగీరథలో బతుకులు భారం..

- వేతనాల కోసం భగీరథ కార్మికుల ధర్నా
- ప్లాంటు గేటుకు తాళం వేసి కార్మికుల నిరసన
- నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్
- మంత్రి సీతక్క ఇలాకాలో కార్మికులకు అన్యాయం
- కార్మికులకు లేని హెల్త్ కార్డులు, భీమా
- జీతాలు ఇవ్వకుంటే ఎలా పనిచేయాలి..?
- చాలీచాలని జీతాలతో సతమతం
- కార్మికుల కుటుంబాలపై భారం

2లో

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప): ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పల్లెల్లో, గ్రామాల్లో ప్రతి ఇంటింటికి సురక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం నదీజలాలను శుద్ధిచేసి ఇంటింటికీ తాగునీరు అందించడం వల్ల ఫ్లోరోసిస్ సమస్య లేకుండా చేయాలని అప్పటి ప్రభుత్వం ఉద్దేశం. అలాంటి భగీరథ ప్రాజెక్టుల్లో పని చేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతల్లేవంటూ కార్మికులు కన్నీరు కార్చారు.

## కన్న కొడుకును చంపిన కసాయి తల్లి



అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు

2లో

## జిల్లాలో 61 వైన్స్‌లకు గెజిట్ నోటిఫికేషన్

30 రిజర్వ్.. 31 జనరల్


అక్టోబర్ 23న ఏబి గార్డెన్లో డ్రా

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతావార్త: రాబోయే రెండు సంవత్సరాలు మద్యం పాలసీకి ప్రభు త్వం నోటిఫికేషన్ జారీ చేయగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రో హిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. నూతన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం నియమ నిబంధనలను పూర్తిగా సరళతరం చేశారు.



13లో

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో



# సందడి షురూ

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో

ఉత్కంఠకు తెరదించిన ప్రభుత్వం

2లో

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నెలకొన్న ఉత్కంఠతకు తెర దించుతూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల జీవోను విడుదల చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఇదిలా ఉంటే శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణపై నిర్వహించనుంది.

# భగీరథలో బతుకులు భారం..

మొదటిపేజీ తరువాయి

### నాలుగు నెలలుగా జీతాలు లేవు

మండలంలోని పాలంపేటలో గల మిషన్ భగీరథ నీటి శుద్ధి ప్లాంటు గేటు వద్ద ములుగు జిల్లాలోని మూడు మండలాలకు చెందిన మిషన్ భగీరథ కార్మికులు దాదాపు 150 మంది పెండింగ్ జీతాలు చెల్లించాలంటూ ఆందోళనకు దిగారు. పాలంపేటలోని ప్లాంటు గేటుకు తాళం వేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా జీతాల్లేవంటూ ఆందోళన బాట పట్టారు. నీటిశుద్ధి యంత్రాల ఆపరేటర్స్, లేబర్స్, లైన్మెన్లు, సూపర్వైజర్లు కలిసి ధర్నాకు దిగారు. నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలే చాలీచాలని వేతనాలు.. ఆపై ఆలస్యం వస్తే తాము కుటుంబాలు ఎలా బతకాలన్నారు. దసరా పండుగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి నెలకొందని, వేతనాలు అని అడిగితే ఇష్టం ఉంటే పని చేయండి.. లేదంటే వెళ్లిపోండంటూ నిర్లక్ష్యంగా సమాధా నం చెబుతున్నారని వాపోయారు. దీంతో చేసేది లేక ఆందోళనకు దిగినట్లు తెలిపారు. మాకు ఉద్యోగ భద్రతతోపాటు వేతనాలు సకాలంలో చెల్లించేలా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### కార్మికులకు హెల్త్ కార్డులు, భీమా లేవు

మిషన్ భగీరథ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు ఇప్పటికీ ఆరోగ్య శ్రేయోభిలాష కార్డులు, భీమా లేకుండా పని చేస్తుండటంతో, అనారోగ్యం లేదా పనిలో గాయాలపాలైన సందర్భాల్లో ఆస్పత్రుల్లో చికిత్స పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం కూలీలు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసి తాగునీటి పైపులైన్లు వేసే పనిలో నిత్యం మట్టి, ఇనుప పైపులు, మిషనరీల మధ్య శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు, గాయాలు, జలుబు, జ్వరాలు, గుండె సంబంధిత సమస్యలు తరచూ వస్తున్నప్పటికీ కార్మికుల దగ్గర ప్రభుత్వ హెల్త్ కార్డులు లేకపోవడం వల్ల చికిత్స ఖర్చులు పూర్తిగా వారి భుజాలపైనే పడుతున్నాయి. గత రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథలో పనిచేసే సిబ్బందికి సామాజిక భద్రతా పథకాల కింద హెల్త్ కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు కార్మికులకు ఆ కార్డులు అందలేదు. కాంట్రాక్టర్ల ద్వారా నియామకం జరగడం వల్ల కార్మికులు నేరుగా ప్రభుత్వ రికార్డుల్లో నమోదు కాలేకపోతున్నారని అధికారులు చెబుతున్నారు.

### కుటుంబాలపై భారమే

మాకు వేతనాలు కూడా ఆలస్యంగానే వస్తున్నాయి. దానికి తోడు హెల్త్ కార్డు,



భీమా సదుపాయాలు లేనందువల్ల గాయపడితే ప్రైవేటు ఆస్పత్రిలో అప్పు చేసి చికిత్స చేయించుకోవాలి. ప్రభుత్వ ప్రాజెక్ట్లో పని చేస్తున్న మాకే హెల్త్ సదుపాయం లేకపోవడం బాధాకరం. కార్మికులకు హెల్త్ కార్డులు, భీమా లేకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఆరోగ్య ఖర్చులకు నెలకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు అప్పులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఒకవైపు కుటుంబ భారం, మరోవైపు విధి నిర్వహణ, పిల్లల చదువులు, ఇంట్లో నిత్యావసర ఖర్చులు అంటూ ఆవేదన చెందారు. ఇప్పటికే వేతనాలు ఆలస్యం అవుతున్నందున ఈ భారం మరింతగా పెరిగి, పేద కార్మిక కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయి.

### కార్మికుల వేదన

నెలల తరబడి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాం. మాకు నెలకు రూ.10 పదివేల నుంచి రూ.12,500 వరకే వేతనాలు ఇస్తున్నారు. అవి కూడా ప్రతి నెలా రావడం లేదు. అలాగే పనిలో గాయాలు, ప్రమాదాలు జరిగినా ప్రభుత్వ హెల్త్ కార్డులు లేకపోవడంతో చికిత్స ఖర్చులు తమ జేబులో నుంచే భరించాల్సి వస్తోంది. పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ. వంటి లేబర్ బెనిఫిట్స్ అందడం లేదు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఎలాంటి భరోసా లేదా నష్టపరిహారం లభించడం లేదు. అనారోగ్యానికి గురైన కార్మికులను పట్టించుకునే నాథుడే లేరు. ఇలాంటి ఘటన జరిగిన దాఖలాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతినెలా జీతం సమయానికి వచ్చే విధంగా చూడాలి.

### కార్మికుల డిమాండ్లు

మిషన్ భగీరథలో పనిచేస్తున్న అందరికీ జీతాలు పెంచి, ఆరోగ్యశ్రేయోభిలాష హెల్త్ కార్డులు మరియు భీమా తక్షణమే జారీ చేయాలి. కాంట్రాక్ట్ వ్యవస్థ ఉన్నా కూడా కార్మికుల రికార్డులను ప్రభుత్వ స్థాయిలో నమోదు చేయాలి. ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం నిధి ఏర్పాటు చేయాలి. పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ వంటి శ్రామిక సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగ భద్రత, ప్రతి నెల సమయానికి జీతాలు చెల్లించే విధంగా జరగాలి.

### మహా త్రిపుర సుందరిగా

# శ్రీ భద్రకాళి అమ్మవారు

### అనంతరం రాజరాజేశ్వరిగా( లలిత) అలంకరణ

### ఐదవ రోజుకు చేరుకున్న శరన్నవరాత్రులు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఐదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం 0400లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని లలితా మహా త్రిపుర సుందరి గా అలంకరించడానికి ఆంగీకార ప్రార్థన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని రాజరాజేశ్వరి (లలిత)గా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంత్ర దీక్ష తీసుకొనిన సాధకుడు మంత్రానుష్టానం చేస్తుండగా అమ్మవారు ఈ సాధకుడు ధనం కోసం అనుష్టానం చేస్తున్నాడేమో ఎందుకంటే ధనమూల మిదంజగత్ అని కదా అందుకోసం సాధకుడి అనుష్టనం వల్ల ప్రసన్నమైన అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాన్నిస్తుంది అనడానికి సంకేతంగా నిన్న అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. ఐశ్వర్యం కోసమే సాధకుడి అనుష్టానం అంటే సాధన అక్కడికి ఆగిపోతుంది. కానీ అమ్మ ఐశ్వర్యం, బీదరికం గత జన్మలో చేసుకున్న పాపపుణ్యాల ఫలితంగా వస్తుంది, పోతుంది ఇవి ఏవి శాశ్వతం కావు. నాకు ఇహలోకంలో నీపాదాల మీద అచంచలమైన భక్తి, దేహాంతంలో ముక్తి ప్రసాదించమ్మా అని సాధకుడు కోరుతాడు. ముక్తి అనేది నూరు కోట్ల జన్మల పుణ్యం ఉంటే గాని దొరకదు అని వివేకచూడామణిలో శంకరాచార్యులవారు తెలిపారు. మరి ముక్తి అనే పదం మిథ్యయేనా! అన్న శంక కలుగుతుంది. అమ్మవారిని ముద్దుస్వామి దీక్షితులు తమ కృతులలో దయాతీతమోక్షప్రదచతురే అని కీర్తించారు. దాయకు అతీతమైన ఒక మార్దవమైన గుణంతో ఆ జగన్మాత భక్తులకు ముక్తి కూడా ప్రసాదిస్తుంది అని దీని అర్థం. అంతేగాక పంచదాశీ, షోడశీ, మంత్ర దీక్షలు తీసుకున్న వారికి మారు జన్మ వుండదు అని శాస్త్రం చెబుతోంది. కాబట్టి దానికి సంకేతంగా ఆ మంత్రాలకు అధిష్టాన దేవతయైన రాజరాజేశ్వరీ (లలిత)గా అలంకరించడంలోని నేపథ్యం. శుక్రవారం అమ్మవారికి స్కందమాతా క్రమం మరియు బోధాయనమహర్షి ప్రోక్త నవరాత్ర కాల్పాన్ని అనుసరించి దుర్గమహా క్రమంలోనూ పూజారాధనలు జరిపారు. ఉదయం పల్లకి సేవ సాయంకాలం శేషవాహన సేవ జరిపారు. పల్లకి సేవలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు కలుగుతాయి. శేషవాహనంపై సేవింపబడిన అమ్మవారి యోగసిద్ధి కులుగుతుందని ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు తెలిపారు. శుక్రవారం లలిత పంచమి పర్వదినం సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని శ్రీ లలితా మహాయాగ కార్యక్రమలో పాల్గొన్నారు. ఆలయానికివిచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ధర్మకర్తలు శ్రీయుతులు తలుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఒరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్ మోతుకూరి మయూరి గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతి, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ మరియు ఆలయ కార్యనిర్వాహణాధికారి రామల సునీత, భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం మహదాశీర్వచనం జరిపి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్ రేవతి దంపతులు, వాగ్దేవి విద్యా సంస్థల అధినేతలు చందుపట్ల దేవేందర్ రెడ్డి వాణిదేవి, వాహిని దేవి దంప తులు, హైదరాబాద్ వాస్తవ్యులు కరణం ఫణి ప్రసాద్ కాంచన దంపతులు కామిశెట్టి ప్రకాష్ స్వాతి దంపతులు మరియు విష్ణు మర్రి ఐలయ్య దయాదేవి దంపతులు రోహిత్ అనంత్, నాగిలేటి యశ్వంత్ అపర్ణదెలిషా మరియు డాక్టర్ బి. వెంకటేశ్వర్లుసునీత దంపతులు, డాక్టర్ బి.సనత్ కుమార్, కుమారి డాక్టర్ బి. వైష్ణవి మరియు మహా వెంకట నరసింహా సాల్వెంట్స్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేతలు కుందూరు రవీందర్ రెడ్డి సుకన్య దంపతులు భరత్ రెడ్డిలు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉబయ దాతలకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రము లు బహుకరించి ప్రసాదములు అందజేశారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు వీరా సంఖ్యలో దేవాలయానికి పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.



### కన్న కొడుకును

# చంపిన కసాయి తల్లి

### అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు

కేసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : మాతృత్వం కోసం ఎంతోమంది తల్లులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి బిడ్డకు జన్మనిస్తారు. కానీ నవ మాసాలు మోసి పెంచి ఇద్దరి పిల్లలకు జన్మనిచ్చిన తల్లే కన్న ప్రేమను మరిచి తనలోని రాక్షసత్వాన్ని ప్రదర్శించింది. గోరు ముద్దలు తినిపించిన చేతులతోనే దారుణానికి ఒడిగట్టింది. కని పెంచిన పేగు బంధాన్ని మరచి మృత్యువును చూపించింది. కన్నబిడ్డలను కర్కషంగా చంపి గుర్తుతెలియని వ్యక్తులు చేసినట్లుగా అందరినీ నమ్మించింది. ఈ దారుణం కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో చోటుచేసుకుంది. మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ శుక్రవారం నాడు విలేకరుల సమావేశం నిర్వ హించి ఘటన వివరాలను వెల్లడించారు.. కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పందుల శిరీష (25) తన భర్త అయిన ఉపేందర్కు అక్రమ సంబంధం ఉందని అనుమానం కలిగి ఉండేదని తెలిపారు. తన ముగ్గురు పిల్లలను తన వద్దకు రాకుండా అత్తమామల వద్దనే భర్త ఉపేందర్ ఉంచేవాడని దీంతో తను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుందని తెలిపారు. తను చనిపోతే తన పిల్లలు ముగ్గురు ఆగమవుతారని, ముందుగా వారిని చంపి తర్వాత తను చనిపోవాలని అనుకుందని చెప్పారు. పథకం ప్రకారం మూడవ కుమారుడు నిహాల్ (2) ను జనవరిలో నీటి సంపులో పడేసి చంపిందని తెలిపారు. తరువాత పెద్ద కుమారుడైన మనీష్ కుమార్(5)ను బుధవారం రోజు నైలాన్ దారంతో మెడకు చుట్టి హత్య చేసిందని చెప్పారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన ఎస్సై మురళీధర్ రాజ్ దర్యాప్తు చేయగా శిరీష హత్య చేసినట్లు గా నేరాన్ని అంగీకరించిందని తెలిపారు. శిరీషను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ సర్వయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ మురళీధర్ రాజ్, వారి సిబ్బంది పాల్గొన్నారు.



### స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేస్తూ

# ప్రభుత్వం జారీ చేసిన జీవో

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో

### ఉత్కంఠకు తెరదించిన ప్రభుత్వం

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నెలకొన్న ఉత్కంఠతకు తెర దించుతూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల జీవోను విడుదల చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఇదిలా ఉంటే శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణపై నిర్వహించనుంది. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సహా ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈక్రమంలో బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రావడంతో ఇక ఎన్నికల నగారా మోగడమే ఆలస్యమని తెలుస్తోంది. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ప్రణాళికను ఇప్పటికే పంచాయతీరాజ్శాఖ విడుదల చేసింది. రాష్ట్రంలో 12,760పంచాయతీలు, 1,12,534 వార్డులు, 565జడ్పీటీసీలు, 5,763 ఎంపీటీసీ స్థానాలకు ప్రత్యఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. అనంతరం పరోక్షంగా 565 మండల పరిషత్లు, 31 జిల్లాపరిషత్లకు చైర్పర్సన్ల ఎన్నికలను నిర్వహిస్తామని పేర్కొంది. వీటిపై నేటి సాయంత్రం లోపు రిజర్వేషన్ల ప్రకటన వెలువడే అవకాశాలు సైతం లేకపోలేదు.

### నేటి సాయంత్రం కల్లా రిజర్వేషన్ల ఖరారు!

నేటి సాయంత్రానికి స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, మరోవైపు రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు దాదాపు పూర్తయింది. పంచాయతీరాజ్ శాఖ క్షేత్రస్థాయిలో జిల్లా పరిషత్ ముఖ్య అధికారులు, జిల్లాపంచాయతీ అధికారులతో సంప్రదింపులు చేస్తోంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే రిటర్నింగ్ అధికారుల నుంచి చెక్ పోస్టుల వరకు అన్నింటినీ ఎంపీడీవోలు ఖరారు చేశారు. గురువారం రాత్రే పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు పంపారు. ఇక క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఎవరూ సెలవులు తీసుకోవద్దనే సూచన కూడా ఉన్నతాధికారాల నుంచి సమాచారం వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది

## ప్రత్తిలో చేపట్టాల్సిన చర్యలు..

**రఘునాథపల్లి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో సుమారు ఒకలక్ష ఇరవై ఆరువేల ఎకరాల్లో ప్రత్తిపంటను సాగు చేస్తున్నారు. గత వారంరోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో భూమిలో తేమ ఎక్కువై, తద్వారా సరైన పోషకాలు అందక, పత్తి పంటలో పూత, కాయరాలడం గమనించడమైనది. కావున రైతులు



వర్షాలు ఆగిన వెంటనే, పైపాటుగా ఎకరానికి 2కిలోల 13045తో పాటు 400 గ్రాముల సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని కలిపి పిచికారి చేసుకోవాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ డి.శ్రీలత తెలిపారు. కాయదశలో ఉన్న ప్రత్తి పంటలో అధికంగా కురుస్తున్న వర్షాల వలన కాయ కుళ్లు, తెగులు వ్యాపిస్తున్నదని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ తెలిపారు. అధిక తేమతో కూడిన వాతావరణంలో కాయ కుళ్లు, తెగులు ఉధృతి పెరిగే అవకాశముందన్నారు. కాయ పగిలేదశలో మబ్బులతో కూడిన చల్లని వాతావరణం అనుకూలమన్నారు. కాయకుళ్లు, తెగులు నివారణకు ఎకరానికి 600గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్‌ను 20గ్రాముల ప్లాంటామైసిన్‌తో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఉధృతిని బట్టి 15రోజుల వ్యవధితో 3లేదా 4 సార్లు పిచికారి చేయాలన్నారు. ఆకులపై ఏర్పడుచున్న గోధుమరంగు గుండ్రని మచ్చల నివారణకు ఎకరానికి 200మి.లీ ప్రోపికొనజోల్‌ను పిచికారి చేసుకోవాలన్నారు. ఉధృతిని బట్టి 15రోజుల వ్యవధితో 2లేదా 3సార్లు పర్యాయాలు పిచికారి చేయాలన్నారు.

## వీఎస్ఆర్ నగర్‌లో సామూహిక కుంకుమార్చన

**బచ్చన్నపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**



దుర్గామాత నవరాత్రులు పురస్కారించుకొని దుర్గామాత మహాలక్ష్మి అవతారంలో అమ్మవారికి కుంకుమ పూజ చేశారు. శుక్రవారం విఎస్ఆర్‌నగర్ గ్రామంలో నవదుర్గయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా విఎస్ఆర్‌నగర్ గ్రామంలో మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి కుంకుమపూజను నిర్వహించారు. లలితా సహస్రనామం వంటి పారాయణాలను పఠిస్తూ ప్రతి నామానికి కుంకుమను సమర్పించారు. అనంతరం స్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

**బచ్చన్నపేట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**

ఎన్ఎస్ఎస్‌క్యాంప్ విద్యార్థికి సమాజంపట్ల అవగాహన పెంచుతుందని, ఎన్ఎస్ఎస్ క్యాంపు విద్యార్థి మార్పుకు ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. జ్యోతి తెలిపారు. బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయసేవా పథకం ప్రత్యేక శిబిరం రెండోరోజు భాగంగా ఆమె పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో శ్రమదానం, ఇంకుడుగుంతలు తవ్వడంవంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. మద్యం, ప్లాస్టిక్‌వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు, ర్యాలీలు విద్యార్థులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. శిబిరంతో గ్రామం పరిశుభ్రంగా ఉండడం, విద్యార్థులకు సమాజంపట్ల అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యక్తిత్వ వికాసాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధు కళాశాల లెక్చరర్స్ కే.శ్రీధర్ యాదవ్, అనుషారెడ్డి, సిబ్బంది స్వప్న, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## చోరీ సంఘటనపై కేసు నమోదు

**గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

గూడూరు పట్టణంలోని నెక్కొండ రోడ్డులో ఉన్న రుత్విక్‌సాయి వైన్స్‌లో ఈనెల 24 రాత్రి జరిగిన చోరీ సంఘటనపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. దుకాణం తలుపులు పగులగొట్టుకొని లోనికి ప్రవేశించిన ఓ వ్యక్తి షాపులో ఉన్న మద్యం బాటిళ్లు, ల్యాప్‌ట్యాప్ ఎత్తుకు వెళ్లారని, మొత్తం చోరీ విలువ రూ.1.98 లక్షలు ఉంటుందని దుకాణ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**తరిగొప్పుల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని తరిగొప్పుల మండలకేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మొగుళ్ల మహిపాల్‌రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమికోసం, భుక్తికోసం, గడీల పాలన వెట్టి చాకిరి విముక్తికోసం పోరాడిన యోధురాలని, అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కొని నిలిచారని, ఆమె సాయుధపోరాట స్ఫూర్తితో సమాజ చైతన్యానికై అందరూ పాటు పడాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ఆంధ్రయ, సీనియర్ అసిస్టెంట్ సత్యం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**తరిగొప్పుల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**

రాబోయే స్థానిక సంస్థల జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని తరిగొప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, బిఆర్ఎస్ పార్టీ యొక్క,సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ యొక్క ప్రతిఒక్క కార్యకర్త ఒక సైనికులు లాగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పార్టీ ఇంచార్జ్ లు పరుశరాములు, సంపత్, శ్రీను, శ్రీకాంత్, రమేష్, కానుకరాజు,జంపుల్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల బతుకమ్మ సంబరాలు

**నర్మెట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**



నర్మెట మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహి ంచుకున్నారు. పోషణ అభియాన్‌లో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.సునీతాదేవి ఆధ్వర్యంలో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఆటలు ఆడి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రజిత కుమారి, శోభ, సుజన, తారాబాయి, రాంబాయి, మమతా, రాధిక, రజిత, జయ, నాగమణి, మంజుల, రాజమణి, మరియా, అరుణ పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**నర్మెట, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**

వీరనారి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్క రించుకొని నర్మెట మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని రజక భవన ంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్య క్రమంలో ప్రజ్ఞాపూర్ అంజయ్య, సత్యనారాయణ, శ్రీధర్, నరసి ంహులు, శీను, యాదగిరి, కనుకయ్య, సంపత్, కరుణాకర్, రాకేష్, రాజ ేష్, మల్లేష్, రమేష్, సిద్ధులు, రాములు, భాస్కర్, మల్లయ్య, పాల్గొన్నారు.







## వరస దొంగతనాలకు పాల్పడిన ఇద్దరి అరెస్ట్

**5తులాల బంగారం, లక్ష నలభై వేలు స్వాధీనం..**

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ కృష్ణ కిషోర్..**

**నరసింహులపేట సెప్టెంబర్ 26 ప్రభాతవా**

మండలంలో వరస దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ కృష కిషోర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలోని నర్సింహాపురంబంజార శివారు పత్ని తండాకు చెందిన గుగులోతు సాగర్, మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన గోడిశాల దేవేందర్ లు జనవరి 27న పత్ని తండాకు చెందిన గుగులోతు రామారావు ఇంట్లో తాళం పగల గొట్టి బీరువాలో ఉన్న 2.33లక్షల డబ్బులను దొంగిలించారు. ఈ నెల 20న రామన్నగూడెం గ్రామానికి చెందిన గుడిశాల రమేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి



తాళాలు పగల గొట్టి బీరువాలో ఉన్న 3తులాల బంగారు నల్లపూసల తాడు, తులం చెవి కమ్మలు, తులం రింగు మొత్తం 5 తులాలు బంగారం దొంగిలించారు. ఫిర్యాదు దారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగ దొంగతం చేసినట్లు ఒప్పు కున్నారు.వారి వద్ద నుండి 3తులాల నల్ల పూసల గొలుసు, తులం చెవి కమ్మలు, తులం బంగారు రింగు స్వాధీనం చేసుకుని లక్ష నలభై వేలతో పాటు కారు, మూడు ఫోన్లు పెట్రోల్ బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ చెప్పారు. కాగా సాగర్ అనే నిందితుడు ఈ నెల 23న కొమ్ముల వాంఛ లోని సబ్ స్టేషన్ కు వెళ్లి ఏఈ పాండు నాయక్ తో తమ ఇంట్లో కరెంట్ ఎలా కట్ చేస్తారని పెట్రోల్ పోసి సబ్ స్టేషన్ తగల బెండతనని బెదిరించాడు దీంతో ఏఈ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం సిఐ గణేష్, ఎస్సై సురేష్ హెడ్ కానిస్టేబుల్ సిబ్బంది రమేష్ లు, మమత, ఉష, చంద్రయ్య, పాల్గొన్నారు.

## నల్లబెల్లం,పటిక పట్టివేత, కేసు నమోదు

**: ఎస్సై చిర్ర రమేష్‌బాబు**

**విలువ రూ.3లక్షల10వేలు,3గ్గురిపై కేసు నమోదు**

**నెల్లికుదురు,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని మేచరాజుపల్లి గ్రామ శివారులో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో 60 భస్తాల నల్లబెల్లం,2 భస్తాల పటిక పట్టుకుని కేసు నమోదు చేసినట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.శుక్రవారం స్దానిక పోలీస్‌స్టేషన్లో విలేకరులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....చిత్తూరు నుండి ఇనుగుర్తి చుట్టు పక్కల గ్రామాలకు నాటుసార తయారికోసం వినియోగించే నల్లబెల్లం,పటికను అశోక్‌లేలాండ్ ట్రాలీ నెం టిఎన్ 33బిజడ్ 8827లో తరలిస్తున్న క్రమంలో తనిఖీ నిర్వహించగా అందులో రూ.రూ.3లక్షల10వేల విలువైన 60 భస్తాల నల్లబెల్లం,2 భస్తాల పటికను పట్టుకోవడంతో పాటు పల్సర్ బైక్ నెం టిఎస్03 ఈఎక్సు6558ను స్వాధీనం చేసుకున్నామని,వాహానంను పట్టుకుని విచారించగా 1) ఇనుగుర్తి మండలం లాలుతండాకు చెందిన గుగులోతు సురేష్ తండ్రి బాలు 2) భూక్యధాన్య తండాకు చెందిన భూక్య సిద్దూ తండ్రి బిక్షం 3) వాహాన డ్రైవర్ తమిళనాడుకు చెందిన భూపతి గుణ తండ్రి సేకరణలను అదుపులోకి తీసుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీనివాస్,వికాస్,రమ,రాకేష్‌లు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## ప్రజల సొమ్ము పందులపాలు

**లక్షలాది రూపాయలు వెచ్చించి**

**నిర్మించింది పందుల కోసమేనా..?**

**అధికారులు కన్నెత్తి చూడని వైనం**

మల్హర్ రావు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ శివారులలో కాపురం ఉపరితల బొగ్గు గనుల భూ నిర్వాసితుల కోసం ఏర్పాటుచేసిన పునరావాస కాలనీలో ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి కమ్యూనిటీ హాల్, అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ భవనాలు అన్ని హంగులతో నిర్మాణం పనులు



పూర్తి చేశారు. కాగా ఈ భవనాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం పూర్తి చేశారో అంతే నిరక్ష ్యంగా వదిలేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లక్షలాది రూపాయల నిధులతో చేపట్టిన భవనాలు పందులకు ఆవాసాలుగా మారి దయనీయ పరిస్థితిలో ఉన్నాయి. మండల తహసీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ భవనాలపై పర్యవేక్షణ చేసే నాథుడే లేక ఊర పందులకు ఆవాసాలుగా మారాయి. దీంతో స్థానిక ప్రజలు రాజుల సొమ్ము రాళ్ల అయింది అని ఆరోపిస్తున్నారు. ఈ భవన నిర్మాణ పనులు పూర్తి కావడం కోసం అప్పటి కలెక్టర్, సంబంధిత అధికారులు పలు దఫాలుగా పర్యవేక్షణ చేసి వేగంగా నిర్మాణం చేయడానికి కృషి చేస్తే ప్రస్తుత అధికారులు వీటి రక్షణ కోసం కనీస చర్యలు తిసుకోక పోవడం ఏమిటని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు ఆర్అండ్ఆర్ భవనాలను దుర్వినియోగం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కాటారం (గారెపల్లి) కూడలిలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినదని రజక కుల సంఘ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రజక సంఘం కుల నాయకులు పెనగొండ రాజయ్య, శ్రీనివాస్, పున్నం సతీష్, కల్లగుంట సురేష్, పైడాకుల మహేందర్, సురేష్, శ్రీరాముల రజినీకాంత్, బిఆర్ఎస్ మండల యూత్ నాయకులు రామిళ్ల కిరణ్, ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజ

మహాముత్తారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని పెగడపల్లిలో కొలువు ధీరిన శ్రీ దుర్గదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజును పురస్కరించుకొని అమ్మవారు శ్రీ మహాలక్షి ్మ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గమాత కమిటీ సభ్యులు మహిళలతో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ కారేక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పురోహితులు వెంకటేశ్వర్లు. కమిటీ సభ్యులు వావిల్ల రవి, వావిల్ల శ్రీకాంత్, వావిల్ల సంజీవ్, వావిల్ల సుమన్, పక్కల రామకృష్ణ, గుండాల అజయ్, వావిల్ల రనదీర్, వావిల్ల సిధ్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారంలో వైభవోపేతంగా దేవి శరన్నవరాత్రులు

**5వ రోజు శ్రీ లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం**

మహాముత్తారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మహాముత్తారం మండల కేంద్రంలోని, టీజీబీ బ్యాంకు కాలనీ, భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు అమ్మ వారు శ్రీ లక్షి ్మ దేవి అవతారంతో దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలో టీజీబీ బ్యాంకు కాలనీ వాసులు, ప్రజలు పాల్గొన్నారు...అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

మల్హర్ రావు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త




మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశానుసారం మెగా పేరెంట్ టీచర్ సమావేశం కళాశాల ప్రిన్సిపల్ ఎం విజయ దేవి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం ద్వారా పిల్లల హాజరు చదువు మీద అవగాహన అధ్యాపకుల సలహాలు సూచనలు విద్యార్థుల తల్లిదండ్రుల సలహాలు సూచనలు విద్యార్థుల అభ్యున్నతి కోసం వివిధ అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం విద్యార్థుల హాజరు శాతం మెరుగుదల కోసం ఎఫ్ ఆర్ ఎస్ ప్రారంభించారని దీని ద్వారా ఎప్పటికప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులకు మెసేజ్ రూపంలో సమాచారం తెలియజేయడం జరుగుతుందన్నారు అలానే అకాడమీ ద్వారా జేఈఈ మెయిన్స్, నిట్ కోచింగ్ క్లాసుల నిర్వహణ కళాశాలలో విద్యార్థులకు జరుగుతున్న క్లాసులు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వ్యవస్థలో వచ్చిన మార్పుల గురించి స్పోర్ట్స్ కేటాయించిన నిధులు మరియు మరమ్మతులకు వచ్చిన అమ్మ ఆదర్శ కళాశాల కమిటీ ద్వారా వచ్చిన నిధుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు కళాశాలలో జరిగే తరగతుల పనితీరు అధ్యాపకుల యొక్క అంకిత భావం పట్టుదల కృషి విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శకళాశాల కమిటీ గౌరవ అధ్యక్షులు చింతలపల్లి మలహల్ రావు, చైర్ పర్సన్ చిగిరి మీనా, కమిటీ సభ్యులు వెంకటేష్, అధ్యాపకులు కళాశాల సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నిద్రమత్తులోనే మృత్యు ఒడిలోకి...!

**ఇంటి గోడ కూలి మహిళ దుర్మరణం**

**భర్త దుర్గయ్యకు తీవ్ర గాయాలు**

**బెగుళూరు గ్రామంలో చోటుచేసుకున్న ఘటన**

మహాదేవపూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మండలం బెగుళూర్ గ్రామానికి చెందిన లక్షి ్మ(38) అనే మహిళా ప్రమాదవశత్తు ఇంటి గోడ కూలి గురువారం దుర్మరణం చెందింది. వివరాల్లోకి వెళితే..మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గాను బెగుళూరు గ్రామంలో నివాసం ఉంటున్న మంద దుర్గయ్య భార్య లక్షి ్మలపై ఇంటి గోడ కూలి లక్షి ్మ మరణించగా దుర్గయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. కొన్ని రోజులుగా లక్షి ్మ పక్షవాతంతో బాధ పడుతు న్నట్లు సమాచారం. మంద దుర్గయ్య ఫిర్యాదు మేరకు మహాదేవ పూర్ ఎస్ఐ టి.సాయి శశాంక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు

## బాధిత కుటుంబానికి కటకం అశోక్ చేయూత

**మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో**

**రూ.10వేల ఆర్థిక సాయం అందజేత**

**పెద్దకర్మ నిర్వహించే వరకు అన్ని ఖర్చులు భరిస్తానని హామీ...!**

మహాదేవపూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బెగుళూరు గ్రామంలో మంద దుర్గయ్య ఇంటి గోడ కూలి అతని భార్య లక్షి ్మ(38) దుర్మరణం చెందింది. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కమ్ అశోక్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. లక్షి ్మ పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించే వరకు అన్ని ఖర్చులు భరిస్తానని మృతురాలి కుటుంబానికి అశోక్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## టిఎన్జిఓస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల గోడ ప్రతుల ఆవిష్కరణ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

టీజీవోస్, టీఎన్ జీవోస్ ఆధ్వర్యంలో జరిగే బతుకమ్మ సంబరాల గోడప్రతులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిజిఓఎస్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎల్ విజయలక్షి ్మ, కార్యదర్శి ఏ సునీల్ కుమార్ తో పాటు కార్యవర్గ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఐడిఓసి నందు కలిసి నేడు 27న తెలంగాణ గెజెటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగే బతుకమ్మ సంబరాల గోడపత్రికను ఆవిష్కరించారు. నేడు జరిగే బతుకమ్మ సంబరాలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిశ్వరి, ఆర్టీవో ఎండీ సముదాని, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, దశరథం తదితరులు పాల్గొనారు.



## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఘనంగా సన్మానం

నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



నర్సంపేట మండలం లోని గురిజాల గ్రామానికి చెందిన రైతు,మాజీ హై స్కూల్ ఎస్ఎంసీ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మ రవి రజిత దంపతుల కూతురు దీక్షిత ఉస్మానియా మెడికల్ కళాశాల లో అడ్మిషన్ పొందినందుకు గురిజాల బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఆద్వర్యంలో కొమ్మ దీక్షిత ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మంచిగా చదివి గొప్ప డాక్టర్ అయి పేదలకు వైద్య సేవలు చేయాలని కోరారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నరసింగం,మాజీ ఎంపీటీసీ బండారి శ్రీలత రమేష్,న్యాయవాది మోటురీ రవి,రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు,మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య,మాజీ సర్పంచ్ పోటు రాయపు రెడ్డి,మండల పార్టీ ఉపధ్యక్షుడు అల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు

నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



పట్టణంలోని 10వ వార్డు పోచమ్మ తల్లి ఆలయంలో, పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తిశ్రద్ధలతో నిర్దిష్టమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు, వార్డులోని మహిళలందరి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయిఈ మహోత్సవాల్లో వార్డులోని దేవండ్ల మోనికరాంబాబు,కొలువుల వెంకటేశ్వర్లుపద్మ,ఆరేపల్లి వైడూర్యం బాబు,బొల్లె సుమలత అశోక్, చెన్నారపు నీరజమహేందర్,తవటం వెన్నెల నిశాంత్ ,ఆరెపెల్లి అంజలిప్రుద్వి, కోళ్ల పద్మ సంపత్, గద్దె శ్రీనివాస్, కోటేశ్వరి, హనుమకొండ సంజీవమరియా, లక్క శ్రీకాంత్ మోనిక, మామిడాల అనూష,మిడిదొడ్డి రాధా బిక్షపతి గొడిశాల లత కాంతయ్య, రాళ్ల బండి రాజేందర్త్రివేణి, రాళ్లబండి సరోజ,దేవండ్ల అంజమ్మ అశోక్, వంగాల కరుణ గోవర్ధన్ రెడ్డి, కోరే సునీతరమేష్, ఆవుల విజయ,లక్క శ్రీలత రాజు, రణం రజితశ్రీనివాస,గ్రీష్మమహేష్, ఆవుల రమాదేవి,ఎడ్ల సుమిత్రసుదర్శన్, కందిమల్ల గౌతమివినయ్, కళ్ళపల్లి జయ, బానోత్ కమలమ్మ, ఆకులపల్లి రజితప్రభాకర్, అన్నబోయిన రాజుసంధ్య, కప్ప సుమలతసమ్మయ్య, డేగల ప్రియాంక,దుసారి కర్ణాకర్, విక్కీ,వినయ్, కట్ల కిషోర్, ఇప్ప గణేష్, అభిరామ్, కటకం లక్ష్మీనారాయణ, దేవండ్ల మధు,పిట్ల రమణమ్మ, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గామాతకు కుంకుమ పూజ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని దుర్గామాత వద్ద శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. దేవి, శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా దుర్గాదేవిని ఐదవ రోజు లిలితత్రిపుర సుందరి రూపంలో అలంకరించారు. భక్తులు ఉదయమే తరలివచ్చి కుంకుమ పూజ చేపట్టారు. స్థానికులు మంజుల, సంధ్య, విజయ, రమ, లక్ష్మిలు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ పూజారులు బిక్షపతి శాస్త్రి, సాయిశాస్త్రీ, గణేష్శస్త్రీల ఆధ్వర్యంలో భవనీ స్వాములు పలు కార్యక్రమాలు

## జేపీసీ అధ్యక్షునిగా హుస్సేన్ నాయక్

నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ జేఏసీ మూడు చెక్కలపల్లి గ్రామ అధ్యక్షుడిగా సపావట్,హుస్సేన్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు ధరావత్ బోజా.. నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామంలో శుక్రవారం లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామ జేపీసీ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అధ్యక్షులుగా హుస్సేన్ నాయక్,ఉపాధ్యక్షులుగా భూక్య రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శిలుగా భూక్య యాకోబు నాయక్, తోపాటు బానోతు రవీందర్ నాయక్ ను కార్యదర్శిగా ఇస్లావత్ రాజకుమార్ నాయక్ ను కమిటీ సభ్యులుగా సపోవట్ లక్ష్మణ్ నాయక్ భూక్య వెంకన్న నాయక్, మూడు సంగులాల్ నాయక్, బానోతు ప్రవీణ్ నాయక్, సపావట్ కిషన్ నాయక్, చంద్రు నాయక్, గుగులోత్ సుమన్ నాయక్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు మాజీ ఎంపీటీసీ సపో వాట్ దేవునాయక్ ,కుల సంఘ పెద్ద మనుషులు బానోతు మంగన నాయక్, బక్షా నాయక్, ఇస్లావత్ నెహ్రూ నాయక్, మూడు మంజీలాల్ నాయక్, బోడ సురేష్ నాయక్, బానోతు శ్రీను నాయక్, రమేష్ నాయక్, రత్తి రామ్ రవి బద్రి కోటి సంగులాల్ జగన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వీరన్న నాయక్ కు ఘన సన్మానం

నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని ముచ్చింపుల తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆంగోతు వీరన్న నాయక్ ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా సాధించిన ఆంగోత్ వీరన్న నాయక్ మండలానికే గర్వకారణం అని ఆయన అభినందించారు. ఇలా రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజంలో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆయన సూచించారు. అనంతరం డాక్టర్ వీరన్న కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆంగోత్ పుల్ సింగ్. మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత చరణ్ సింగ్ సీనియర్ నాయకులు జరుపుల రమేష్ నాయక్, మాలోతు నమ్ముకు నాయక్,రేలకుంట గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్ అధికారులకు ఒక్కరోజు శిక్షణ

దుగ్గొండి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



జరుగబోయే ఎంపిటిసి, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో శుక్రవారం జరిగింది. రెండవ సాదారణ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపిడివో డా.లెక్కల అరుందతి మాట్లాడుతూ ఎన్నికలు ఏవిధంగా నిర్వహించాలో నియమ నిబంధనలు తెలిపారు. అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని డీఎల్పీవో కుంట రాజేష్కుమార్ పరిశీలించారు. మాస్టర్స్ ట్రేనర్స్ రాజు, రఘుపతి ఎన్నికల నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్గౌడ్, ఆర్వో ఎలుగొండ రామస్వామి, కృష్ణమూర్తి, ప్రిసైడింగ్ అధికారులు సుశీల, అరుణ, సునిత, విజయలక్ష్మి, ఫాతిమపర్వీన్, ఇమ్మడి సంధ్యారాణి, కనకయ్య, తాజోద్దిన్, శ్రీనివాస్, రావుల దేవేందర్, కిషన్, సూపరిండెంట్ రవికుమార్ పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలని పాటించాలి

### -ఎంపీడీవో రవి

నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన నియమాలకు అనుగుణంగా అధికారులు పాటించాలని స్థానిక ఎంపీడీవో రవి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము రిటర్నింగ్ అధికారులకు అసిస్టెంట్, రిటర్నింగ్ అధికారులకు పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నియమాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించడం జరిగింది అన్నారు. సుధాకర్ సతీష్ టివోటి లక్ష శిక్షణ ఇవ్వడం జరిగిందని ఇందులో భాగంగా అనేక విషయాలను చర్చించడం జరిగిందన్నారు. ఎలక్షన్ పరిశీలన అధికారి రాజీవ్ మండల విద్యాధికారి అనురాధ కార్యాలయ సూపరిండెంట్ అభిరాలి సీనియర్ అసిస్టెంట్ శారదామని జూనియర్ అసిస్టెంట్ శైలజ,పరంజ్యోతి సిబ్బందితోపాటు ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులైన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిగా దుర్గామాత

నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు శుక్రవారం దుర్గామాత భక్తులకు మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చింది. మండలంలోని నల్లబెల్లి నారప్ప మండలంలోని నల్లబెల్లి, నారక్కపేట, రేలకుంట, బోలోనపల్లి, గ్రామాలలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని వాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవా లో భాగంగా పురోహితుడు కడగండి ఆచార్య గణేష్ శర్మ మహాలక్ష్మి గా దుర్గాదేవిని అలంకరించడంతోపాటు ప్రత్యేక పూజలు ధూప దీప నైవేద్యాలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత గంగిశెట్టి శ్రీనివాస్ విజయలక్ష్మి తిరునగరి వెంకటేశ్వర్లు వాణిదేవి, కోటగిరి నారాయణ శిరీష నాగెల్లి మొగిలి లక్ష్మి గుగ్గిళ్ళ.వెంకటేశ్వర్లు సరోజన పురం సతీష్ మోనిక దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు గౌరవ అధ్యక్షులు సామల వీరన్న అధ్యక్షుడు రఘుసాల ప్రదీప్ ప్రధాన కార్యదర్శి ఉడుత నవీన్ అమ్మవారికి గజ మాలాధారణ చేపట్టారు. గాజుల ప్రభాకర్ ఉడుత దినేష్ తరుణ్ విక్కీ సుజిత్ విష్ణు భాస్కర్ చారి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడితే రేషన్ కార్డు రద్దు

### -తాసిల్దార్ ముప్పు కృష్ణ

నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త




ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారికి రేషన్ కార్డు రద్దు తో పాటు ప్రభుత్వ పథకాలు అందకుండా పోతాయని నల్లబెల్లి తాసిల్దార్ ముప్పుకృష్ణ పేర్కొన్నారు శుక్రవారం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా నాటు సారా తయారు చేయడంతో పాటు విక్రయించడాన్ని గమనించిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఆ ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసి స్థానిక తాసిల్దార్ ముప్పు కృష్ణ ముందు బైండవర్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఇలా నాటు సారా తయారు చేయడంతో పాటు విక్రయిస్తే అదేవిధంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారికి రేషన్ కార్డు రద్దు చేయడంతో పాటు ప్రభుత్వము నుండి వచ్చే సంక్షేమ పథకాలు రద్దయిపోతాయని ఆయన హెచ్చరించారు. చివరి అవకాశంగా మందలిస్తూ మరో మారు ఇలాంటి చర్యలకు పాటుపడితే వారిపై కఠిన చర్యలు తీసుకోక తప్పవని హెచ్చరించారు. వీరి వెంట నర్సంపేట ఎక్సైజ్ శాఖ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేడు,రేపు భారీ వర్ష సూచన

**క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్థ వంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని సూచించారు. అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లుభవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలు కూడా ఎవరికి వారు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తతతో వ్యవ హరించాలని అన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చెరువులు, కాలువలు, నదులలో చేపల వేట, ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు. భారీ వర్షాల వల్ల చెరువులు, కాలువ కట్టలు తెగి పోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ కొన సాగించాలని హితవు పలికారు. భారీ వర్షాలు, ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు కూలిపోవడం వంటివి చోటుచేసుకున్న సందర్భాలలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే, ప్రత్యా మ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని, జనజీవనం స్తంభించిపోకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబం ధిత అధికారులకు సూచిం చారు. ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ, దారిమళ్ళింపు చర్యలలో పోలీసు అధికారులు, సిబ్బంది క్రియా శీలంగా పాల్గొ నాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన భవనాలలో ఉంటున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తిస్తూ, అవసరమైన సమయంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అక్కడికి తరలించి ఆహారం, ఇతర సదుపాయాలు సమకూర్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలతో వరద జలాలు ఏర్పడి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీ.హెచ్.సీలు, ఆసుపత్రు లలో సరిపడా మందుల స్టాక్ ను అందుబాటులో పెట్టుకుని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశించారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తమై ఉన్నదని, ఎలాంటి పరిస్థితులు తలెత్తిన సమర్థవంతంగా ఎదుర్కొ నేందుకు సన్నద్ధంగా ఉన్నామని, ప్రజలు ఆందోళనకు గురి కావద్దని కలెక్టర్ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.




## మహాలక్ష్మి అలంకరణలో దుర్గా దేవి

**15 లక్షల కరెన్సీ తో ప్రత్యేక అలంకర సామూహిక కుంకుమార్చన**



**ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 26:** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గాదేవి మహాలక్ష్మి అవతారం లో భక్తులకు దర్శన మిచ్చారు . నవరాత్రులలో భాగంగా ఐదవరోజు దుర్గాదేవిని మహాలక్ష్మి అలంకరణ లో రూ.15 లక్షల కరెన్సీ నోట్లతో మరియు 500 గ్రాముల బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలం కరించడంతో భక్తజనం మహాలక్ష్మి దేవిని దర్శించుకుని పులకించారు. ఈ సందర్భంగా అర్చకులు యల్లాప్రగడ రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, గౌరీ పూజ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వ హించగా సుమారు వందమంది మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు.. అనంతరం హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ కమిటీ సభ్యులు మహిళలు అధికంగా పాల్గొన్నారు

## రావణాసుర వధకు ముఖ్య అతిథిగా సివిల్ జడ్జి

**ఆహ్వానం పలికిన గంధ్రకోట కుమార్, కమిటీ సభ్యులు**



**ములుగు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో విజయదశమి పర్వ దినాన్ని పురస్క రించుకొని ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించ బోయే రావణా సుర వద్ద కార్యక్రమానికి ములుగు సీనియర్ సివిల్ జడ్జ్ టి. కన్యాలాల్ ను కమిటీ వారు ఆహ్వానించారు. శుక్రవారం రోజున సీనియర్ సివిల్ జడ్జ్ కన్యాలాల్ ని ముఖ్య అతిథిగా అక్టోబర్ రెండవ తేదీన జరగబోయే కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా ఉత్సవ కమిటీ ఆహ్వాన పత్రికను అందించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి నాంది అయిన విజయదశమి పర్వదినాన్ని ప్రజలు అందరూ సంతోషంగా గడుపుకోవాలని అంగరంగ వైభవంగా జిల్లా కేంద్రంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంధ్రకోట కుమార్ తెలిపారు. హిందూ సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే విధంగా పది వేల మంది ప్రజలు ఉత్సవానికి హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గత 24 సంవత్సరాలగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తూ హిందూ సనాతన ధర్మం ఉలిక్కిపడే విధంగా కార్యక్రమ నిర్వహణ ఉంటుందని అన్నారు. రావణాసుర వద రామాయణంలో ఒక ముఖ్య ఘట్టమని అన్నారు. రావణుడు గొప్ప శివ భక్తుడు, విధ్వంసుడు అయినప్పటికీ అతని అహంకారం, దురాశ కారణాల వల్ల రాముడితో యుద్ధానికి దారి తీసిందని గుర్తుచేశారు. ఈ యుద్ధంలో రాముడు రావణుడిని సంహరించి ధర్మాన్ని నెలకొల్పాడని గుర్తు చేశారు. ఆ చరిత్ర ప్రజలకు తెలియ జేయడం కోసం పదితలల రావనసుర సంహార కార్యక్రమాన్ని ధర్మజా గరన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కన్నోజు సునీల్ కుమార్, అనుముల సురేష్, గందె రాజు, దిడ్డి రాజ్ కుమార్, కొడిపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

**వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంఘ నాయకులతో కలసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం ఎప్పటికీ మర్చిపోలేనిదని, ఆమె ధైర్యసాహసాలు, సమానత్వం కోసం చేసిన త్యాగాలు నేటి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ భూ హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా పోరాటయోధురాలుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. పోరాటం సామాజిక సమానత్వానికి, మహిళా సాధికారతకు నాంది పలికిందని,ఈ తరం యువత ఆమె స్ఫూర్తిని అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి మాట్లాడుతూ,చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళ మాత్రమే కాదు, సామాజిక చైతన్యానికి మార్గదర్శి, ఆమెను స్మరించుకోవడం ద్వారా కొత్త తరాలు సమాజ నిర్మాణానికి దిశా నిర్దేశం పొందుతాయని అన్నారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా ఆమె త్యాగాలను స్మరించుకోవడం, కొత్త తరాలకు తెలియజేయడం జరుగుతోందనీ, ఆమెను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం.సర్దార్ సింగ్, మణికంట రజక సంఘం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహణ కమిటి అధ్యక్షుడు నగరపు రమేష్, ఉపాధ్యక్షుడు పరికిరాల రవి, ప్రధాన కార్యదర్శి చాపర్తి రాజు, కోశాధికారి ఎన్నిండ్ల మహేందర్, రజక సంఘం మహిళ అధ్యక్షురాలు బండి అరుణ, సహాయ కార్యదర్శి గూడెల్లి ఓదెలు, కొత్త పెల్లి దయాకర్, సలహాదారులు నేరెళ్ళ శంకర్, జాలిగం శ్రీనివాస్, కమిటి సభ్యులు పావురాల బిక్షపతి, వడ్డేపల్లి సారంగపాణి నాంపెల్లి స్వామి, వైనాల సదానందం,బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సాడలు, కుమారస్వామి, ప్రతాప్,నాల్గోవ తరగతుల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి.

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీపీవో దేవరాజు.ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీపీవో దేవరాజు పేర్కొన్నారుములుగు జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ బాలుర, బాలికల పాఠశాలలలో శుక్రవారం జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణకు హాజరైన అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు.అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు,మరుగుదొడ్లు,వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించా లన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు సూర్య నారాయణ, మధుసుధన్, రాజేష్ కుమార్,రవీందర్, శ్రీకాంత్, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ ,సతీష్, మహేందర్ , మధు,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ

**ఐలమ్మ విగ్రహ భూమి పూజ మహోత్సవంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు**

**ప్రభాతవార్త ఏటూరునాగారం సెప్టెంబర్ 26:** తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహ రావు (లక్ష్మణ్ బాబు) అన్నారు.మండల కేంద్రంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజను నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ తెలంగాణ వీర వనిత అని ,ధైర్య శాలి ఐలమ్మనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులను ఎదుర్కొన్నదనీ నిజాం పాలన, విస్నూరు దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. తాను చేసిన ఆనాటి ఉద్యమమే, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందనీ,.ఆ తర్వాత మలి దశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యింది అని ఐలమ్మ స్ఫూర్తి తోనే మాజీ సీఎం కెసిఆర్ తెలంగాణ సాధించారని పేర్కొన్నారు.పరిపాలనలో ఉద్యమ స్ఫూర్తిని పాటిస్తు ఉండడం వల్లనే తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా మారిందనీ,ఐలమ్మ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించే విధంగా చర్య చూపిన మాజీ సీఎం కెసిఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం రజక సంఘం అధ్యక్షులు పర్వతాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు కుదురుపాక



రాజేష్, పర్వతాల రమేష్, కోశాధికారి పర్వతాల కుమారస్వామి,కార్యవర్గ సభ్యులు పర్వతాల భిక్షపతి,పర్వతాల శ్రీను,పర్వతాల ఎల్లయ్య, పర్వతాల రమేష్ (పెద్దోడు ),వడ్డేపల్లి హరీష్, కుదురుపాక ప్రవీణ్,పర్వతాల రాంబాబు, ప్రచార కార్యదర్శులు పర్వతాల విష్ణు సూర్యవర్ధన్,కుమ్మరికుంట్ల సతీష్,పర్వతాల రవి,గౌరవ సలహాదారులు పర్వతాల నర్సయ్య, పర్వతాల సమ్మయ్య, పర్వతాల పోషాలు, పర్వతాల సమ్మయ్య,పర్వతాల అన్వేష్, కుదురు పాక గిరిబాబు, మాదారపు నాగేష్,మహిళలు పర్వతాల లక్ష్మి,పద్మ, రేణుక, దివ్య, ఉషారాణి, మమత, జానకి, కుదురుపాక ధనమ్మ, జయమ్మ, సౌమ్య, మడిగేల కొమురమ్మ,బీఆరెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్, కాకులమర్రి భాస్కర్ రావు,తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, గండేపల్లి నర్సయ్య, మాదరి రామయ్య,కోమిరే చంద్రమౌళి,కూనూరు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తుకు ఆదర్శాలను నేర్పిన వ్యక్తి

**ఇక లేదు యాస సత్తిరెడ్డి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ప్ర సర గ్రామంలో ఉన్న,కుల మతాలకు అతీతిగా, గ్రామంలో ఎలాంటి సందర్భాలలో అయినా ఏ కుటుంబానికి ఆపతి వచ్చినా, మంచి చెడు సందర్భాలలో నేను మీకు అండగా ఉంటా నంటూ, ప్రతి కార్యక్రమానికి ముందు నడిచేవాడు. సహన, శైలి, సామాజిక సేవలలో ముందుండేవాడు. మానవసేవే మాధవసేవగా నమ్మిన వ్యక్తి, ఇలాంటి పెద్దమనిషి సత్తిరెడ్డి లేకపోవడంతో, గ్రామంలో విషాద ఛాయలు అల్లుకున్నాయి. ఇతని మరణం గ్రామంలో తీరం లోటుగా సత్తిరెడ్డి వరంగల్ ఎంజిఎమ్ ఆస్పత్రిలో గురువారం ఉదయం 11 గంటల సమయంలో మరణించాడని,గ్రామంలో తెలవడంతో, మండల వ్యాప్తంగా సత్తిరెడ్డి మృతదేహాన్ని కడసారిగా చూడడానికి తండోపతండాలుగా జనులు కదిలి వచ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు సత్తిరెడ్డి అంత్యక్రియలు జన నీరాజనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించబడ్డాయి. ఈయన గతంలో గ్రామపంచాయతీ వార్డు నెంబర్ గా ప్రజలకు సేవ చేశాడు. తరువాత కోట కాలువనీటి సంఘం చైర్మన్ వ్యాస సత్తిరెడ్డి (15) సంవత్సరాలుగా, చైర్మన్గా చేశారు. వీరి సేవలు ప్రజల మధ్య, ప్రజల మనిషిగా, సంపూర్ణంగా ప్రజల కోసమే పనిచేసేవారు. వానాకాలం, యాసంగి, లక్నవరం చెరువు నీళ్లు రైతుల పొలాలకు పారాలని, నీరు వృధా కాకుండా చివరి పొలాలను పారయా లేదా వెళ్లి చూసి పొలాలు పారే విధంగా చర్యలు చేపట్టేవారు. 15 సంవత్సరాలు రైతులు కాలువల మీదికి వెళ్లకుండా అతని గండ్లు, కాలువల పూడికల పనులు తీసే విధంగా కృషి చేసేవారు. ఈయన సేవలు ప్రజలందరూ సంతోషంగా కొని ఆడుతున్నారు ప్రజలకు కలలో నాలుకల అందరికీ ఎల్లప్పుడూ అన్ని విషయాలలో అందుబాటులో ఉండి. ప్రజాసేవకే ఆయన జీవితాన్ని బ్రతికినంత కాలం ప్రజలకు అవసరమే పాటుపడ్డాడు.

## గోవిందరావుపేట గ్రామ ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

**జిల్లా వైద్యాధికారి వైద్యగోపాల్ రావు.**


**గోవిందరావుపేట: ప్రభాతవార్త** గోవిందరావుపేట గ్రామ ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి గోపాలరావు అన్నారు. శుక్రవారం నాడు గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఈ.ఎన్.టి వైద్య నిపుణితో జరుగుతున్న వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ,ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళలు ఆరోగ్యం మహిళా ఆరోగ్య శిబిరాలకు వచ్చి వైద్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 2 రెండో తారీకు వరకు ఈ ఆరోగ్య మహిళా శిబిరాలు నిర్వహిస్తున్నామని, మహిళలు ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ములుగు జిల్లాలో 65 మహిళా ఆరోగ్య వైద్య శిబిరాలను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేశామని,జిల్లాలో జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్,టీబీ,ఈ ఎన్ టి, క్యాన్సర్ మరియు డెంటల్ వైద్య నిపుణులచే మహిళా వైద్య శిబిరాలను నిర్వహించామని శిబిరాలను నిర్వహించమని ఇప్పటివరకు 21530



మహిళలకు వైద్య ఆరోగ్య పరీక్షలను చేశామని,ఇందులో ఇందులో 1400 మంది పిల్లలకు, 3300 మంది గర్భిణీ స్త్రీలకు మరియు పాలుచు తనులకు,800 మంది కిశోర బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. శుక్రవారం నాడు జరిగిన ఈ.యన్. టి వైద్య శిబిరంలో దాదాపుగా 250కి వైద్య పరీక్షలు నిర్వహించామని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఈఎన్టి వైద్య నిపుణుడు డాక్టర్ హర్షవర్ధన్, ఆయుష్ డాక్టర్ అనూష,డెమో సంపత్,సూపర్వైజర్ శ్యామల, స్టాఫ్ నర్స్ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమలాపురం మోడల్ సోలార్ గ్రామం. అవగాహన సదస్సు.

**మంగపేట సెప్టెంబర్26, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం సవరణలో మోడల్ సోలార్ విలేజ్ స్కీం పై ప్రత్యేక ప్రచార కార్యక్రమం, అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు.ఈసమావేశంలో రాజేందర్, డిస్టిక్ మేనేజరు, నవీన్ కుమార్ యాదవ్,ఫీల్డ్ ఆఫీసర్, టీజీఆర్ఇడిసిఓ, సబ్ ఇంజనీర్ వెంకటేష్ ,లైన్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ , పంచాయతీ కార్యదర్శి రంజిత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సోలార్ గురించి అధికారులు గ్రామ ప్రజలకు ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు, లబ్ధి పొందే విధానాలు వివరించగా, ప్రజలు అడిగిన సందేహాలకు సమాధానములు ఇచ్చారు.గ్రామ ప్రజల్లో సౌరశక్తి వినియోగంపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. మోడల్ సోలార్ విలైజ్ స్కీం లో ఉన్న గ్రామా లలో ఏర్పాటు చేయబడిన పునరుత్పాదక శక్తి సామర్థం అంచనా వేస్తారు, ఆ గ్రామాలలో అత్యధిక సోలార్ సామర్థం ఉన్న గ్రామాన్ని ఆ జిల్లాకు మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక చేస్తారు. తద్వారా ఆ గ్రామానికి ఒక కోటి రూపాయలు సెంట్రల్ ఫైనాన్స్ అసిస్టెన్స్ ద్వారా అందించబడుతుందని తెలిపారు.



# ఏటూరునాగారం వార్త

## మోడల్ సోలార్ గ్రామ పథకంపై అవగాహన

**వెంకటాపురం,ప్రభాత వార్త**




గ్రామాల్లో ప్రజలు సౌర శక్తి వినియోగించుకోవాలని ప్రత్యేక పథకం ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వెంకటాపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో మోడల్ సోలారా గ్రామ పథకం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ మేనేజర్ రాజేందర్,విద్యుత్ ఫీల్డ్ అధికారి నవీన్ కుమార్ యాదవ్,లైన్ ఇన్స్పెక్టర్,లైన్ మేన్ పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఈ పథకాన్ని ఉపయోగించుకోవలన్నారు.ప్రజలు లబ్ది పొందే విదానాలు వివరించారు.మోడల్ సోలార్ గ్రామ పథకంతో పునరుత్పాదక శక్తి సామర్థం అంచనా వేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ పథకం పై ప్రజల్లో వున్నా సందేహాలకు సమాధానాలు రూపంలో వివరించారు.సోలార్ సామర్థం వున్న గ్రామాన్ని జిల్లా మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక చేస్తారన్నారు. తద్వారా ఆ గ్రామానికి కోటి రూపాయలు సెంట్రల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ద్వారా అందించ బడుతుందని తెలిపారు.

## స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్‌లో ఉచిత దంత వైద్య శిబిరం



**వెంకటాపురం,ప్రభాత వార్త** వెంకటా పురం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ జాతీయ స్థాయి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వైద్య అధికారులు తెలిపారు.అందులో భాగంగా ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించా మన్నారు. ఈ సందర్భంగా ఎదిర పీహెచ్‌సీ వైద్యాధి కారి డాక్టర్ పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో దంత వైద్య నిపుణులు డాక్టర్ సుజిత్ పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అంద జేశారు. ఈ శిబిరంలో మాతశిశు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్, పీహెచ్ఎన్ ఏకలక్ష్మి, హెచ్ఇఒ కుప్పిలి కోటిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రామలక్ష్మి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మేడారంలో పిడుగుపాటు దుర్ఘటన

**మేడారం ప్రభాతవార్త 26** మేడారం ఏరియలో ఉరుపుములు మెరుపులతో కూడి వర్షం కురిసింది, ఈక్రమంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాల వెనుక గల బాగా ఉరుముతో పిడుగు పడింది. భయంకరణమైన ఉరుము రావడంతో ఇండ్లనుంచి ఎవరుకూడ భయందోళనకు బయటకు రాలేదు,శుక్రవారం ఉదయం కురిసిన వర్షానికి నాలి దిగంబరం ఇంటిపై పిడుగు పడింది. ఈ సమయంలో ఇద్దరు కుటుంబసభ్యులు ఉన్నారు. ఇంటిపై ముందు బాగంలో పెంకులు పగిలాయి, బాతురూం గోడ, ఇనుప తలుపు పగిలాయి, ఈసమయంలో అవతలరూంలో ఇంటియజమాని పడుకున్నాడు.. పిడుగుపాటుకు కఠోరమైన శబ్దం,రావడం మూలంగా ఆ ఇంటిలో పడుకున్న వ్యక్తి కి చెవులు వినరావడం లేదు.దిమ్ముపట్టాయని తెలిపారు ఏది ఏమైనప్పటికి ప్రాణపాయం నుంచి బయటపడ్డారు. తహశీల్దార్ గాని ఎంపిడి ఓ గాని వైద్యులు గాని మేడారంలోని బాధిత కుటుంబాన్ని సందర్శించి పరమార్శించాలని కోరుతున్నారు ఆదివాసి నిరుపేద కుటుంబం అయినందున ఐ టి డి ఏ అధికారులు స్పందించి ఆ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గిరిజన సంఘాలు, తుడుం దెబ్బనాయకులు, ఆదువాసివిద్యార్థిసంఘం నాయకులు కోరుతున్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి

## ఎమ్మెల్యే,నాయిని

సెప్టెంబర్ 26 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త) శాయంపేట:

తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ గారు అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం.కావ్య,నగర మేయర్ గుండు.సుధారాణి తో కలిసి



పాల్గొన్నారు.స్థానికంగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మగారి పోరాటం నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి.ఆమె సామాన్య వర్గానికి చెందినప్పటికీ, సామాజిక అసమానతలకు, భూ దోపిడీకి, జమీందారీ శాసనానికి వ్యతిరేకంగా పోరాడారు.ఆమె ధైర్యం, పట్టుదల మనందరికీ ఆదర్శం కావాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్నేహ శబరీష్,మేయర్,చాహత్ బాజ్ పాయ్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్,డివిజన్ అధ్యక్షులు సురేందర్,కుమార్ యాదవ్ ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు,ఐలమ్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

సెప్టెంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



శుక్రవారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమ లో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ హనుమకొండ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైత్నాగ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. బహుజన పోరుబిడ్డ, నిజ్నా నియంత్రత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత, ఓరుగల్లు పోరుబిడ్డ అని అన్నారు. దున్నేవాడికి భూమి దక్కాలని, పండించే వాడికే పంట దక్కాలని పోరాడిన ఉద్యమ వీరవనిత ఐలమ్మ అని తెలిపారు. బహుజన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని అన్నారు.

# అనారోగ్యంతో యువకుడు మృతి

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 26



పండుగ రోజు విషాదం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన గుర్రం నరేష్ (28) ఐదు సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్ వలస వచ్చి శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి, ఇతనికి భార్య (22) కూతురు ఐశ్వర్య (5) ఉన్నారు కుటుంబంలో విషాదం నెలకొంది.

# శ్రీ దుర్గా దేవి నవరాత్రులకు పాంప్లెట్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సెప్టెంబర్ 26 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)



పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని కాజీపేట్ శ్రీశ్రీశ్రీ దేవి శరన్న వరాత్రులు ఉత్సవాల సందర్భంగా శివశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా పాంప్లెట్ అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడ స్ఫూర్తిని చాటాలి

## డివైఎస్ఓ అశోక్ కుమార్

ప్రభాతవార్త సుబేదారి:

ప్రతీ ఒక్కరు క్రీడా స్ఫూర్తిని చాటాలని హనుమకొండ యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ అన్నారు. బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర క్రీడా అధికార సంస్థ (సాట్)ఆదేశాల మేరకు శుక్రవారం జెఎన్ఎస్ స్టేడియంలో క్రీడాకారులకు 2కే రన్, 5కే సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివై ఎస్ఓ అశోక్ కుమార్ హాజరై మాట్లాడారు. క్రీడాకారుల్లో స్నేహ పూరిత వాతావరణం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు బతుకమ్మ పండుగ గురించి వివరించారు. అనంతరం పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. 2 కే రన్ విజేతలుగా ఎల్ శివ, రవితేజ, ఆరోగ్య పాల్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. అలాగే 5కే సైక్లింగ్ పోటీల్లో చరణ్ తేజ్, భార్గవ్, హర్షిత్ లు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.




# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ఎస్ఆర్ ఆర్ ఫౌండర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 26



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెరటి యాదవ రెడ్డి మనుమడి మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొని ఆశీర్వదించిన. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపతి శ్రీనివాస్ రెడ్డి గారుమరియు మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, లేతకుల మహేందర్ రెడ్డి, నార్లపురం రాజు, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో మేనేజర్లకు ఘన సన్మానం

సెప్టెంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

వరంగల్ రీజియన్ నుండి బదిలీపై వెళ్లిన ఇద్దరు ఆర్టీసీ డిపో మేనేజర్లకు రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది. వరంగల్ 2 డిపో మేనేజర్ గా పనిచేసిన వి. జ్యోత్స్న ఖమ్మం రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఏ ఓ గా బదిలీపై వెళ్లగా, మహబూబాబాద్ డిపో మేనేజర్ గా పనిచేసిన ఎం. శివప్రసాద్ ఖమ్మం డిపో మేనేజర్ గా బదిలీపై వెళ్లారు. ఈ ఇద్దరు డిపో మేనేజర్లకు రీజినల్ మేనేజర్ డి. విజయభాను అధ్యక్షతన ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ వరంగల్ 2 డిపోలో ఎలక్ట్రికల్ బస్సులు వచ్చాయని, ఆ బస్సులను అన్ని రూట్లలో సమర్థవంతంగా నడిపించి డిపోకు మంచి పేరు తీసుకొచ్చిన వి జ్యోత్స్న డిపో మేనేజర్ సేవలను రీజనల్ మేనేజర్ కొనియాడారు. అలాగే మహబూబాబాద్ డిపో మేనేజర్ గా పనిచేసి ఖమ్మం డిపో మేనేజర్ గా బదిలీపై వెళ్లిన ఎం. శివ ప్రసాద్ సేవలు ఎప్పుడు మర్చిపోలేము అని అన్నారు. మొట్టమొద తాను ఈ రీజియన్ కు వచ్చినప్పుడు ఎలా ఉంటుందో అని అనుకున్నాను అని వచ్చినాక రీజియన్ లోని 9 మంది డిపో మేనేజర్లు, ఇద్దరు డిప్యూటీ ఆర్ ఎం లు మంచి సహాయ సహకారాలు అందించి టీం వర్కు చేయడంలో కలిసి రావడంతో ఈ రీజియన్ ను రాష్ట్రంలోనే అగ్రభాగంలో ఉండే విధంగా



తీసుకువచ్చామని అన్నారు. బదిలీపై ఖమ్మం రీజియన్ కు వెళ్లిన ఇద్దరు డిపో మేనేజర్లు అక్కడ కూడా ఆర్టీసీకి మంచి సేవలందిస్తూ మంచి పేరు గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. అలాగే కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్ మాట్లాడుతూ రీజినల్ మేనేజర్ విజయభాను గారు బదిలీపై వెళ్లిన డిపో మేనేజర్లను గుర్తుపెట్టుకొని ఘనంగా సన్మానించాలని అనుకొని ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ రీజియన్ కు మంచి సేవలందించిన వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న మరియు మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ సేవలు మర్చిపోలేము అని అన్నారు. ముఖ్యంగా వరంగల్ 2 డిపోలో ఎలక్ట్రికల్ బస్సుల ఆపరేషన్ సక్సెస్ ఫుల్ గా నడిపిన డిపో మేనేజర్ వి జ్యోత్స్న ను అభినందిస్తున్నానని అన్నారు. అలాగే మహబూబాబాద్ డిపో లో ఈపీకే, లో కేంపిల్ ఉన్న సమయంలో డిపో మేనేజర్ గా వచ్చిన ఎం. శివప్రసాద్ డిపోలో మంచి పెర్ఫార్మెన్స్ చూపించి రాష్ట్రంలోనే అత్యధిక కే ఎం పి ఎల్ సాధించిన డిపోగా మహబూబాబాద్ డిపోను ముందుంచిన ఘనత శివప్రసాద్ కు దక్కుతుందని, వారి సేవలకు ఆర్టిసి ఎండి వి. సజ్జనార్ ద్వారా అవార్డు అందుకున్నారని అన్నారు. ఈ ఇద్దరు డిపో మేనేజర్లు ఎక్కడికి వెళ్లినా అక్కడ కూడా వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులు షెడ్యూల్స్ వేయడంలో వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న సక్సెస్ఫుల్ అయ్యారని కొనియాడారు. అలాగే మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ ఒంటిచేత్తోని డిపోను నడిపిస్తూ మంచి పర్ఫామెన్స్ చూపించి రాష్ట్రంలోనే 97 డిపోలలో మహబూబాబాద్ డిపో ను అగ్రస్థానంలో ఉండే విధంగా తన నైపుణ్యాన్ని చూపించిన శివప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే బదిలీపై వెళ్లిన వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ లు మాట్లాడుతూ తాము పనిచేసిన డిపో అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించిన రీజినల్ మేనేజర్ డి. విజయభాను కి మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ లు పి. మహేష్, కేశరాజు భానుకిరణ్ లకు చెల్లుతుందని వారి సహాయ సహకారాలతో మేము పని చేసిన డిపోలో ఎప్పటికప్పుడు వారి మంచి సలహాలు, సూచనల మేరకు నిర్ణయాలు తీసుకొని పనిచేయడంతో డిపోలు అభివృద్ధి చెందాయని. ఈ ఘనత మొత్తం వారికే చెందుతుందని అన్నారు. మేము ఎక్కడికి వెళ్లినా మాకు పూర్తిగా సహకరించిన ఈ రీజియన్ లోని అధికారులను, సూపర్వైజర్లను, కార్మికులను ఎప్పుడు మర్చిపోమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రవీంద్రనాథ్, హన్మకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్, పరకాల డిపో మేనేజర్ జి. రాంప్రసాద్, నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి, జనగామ డిపో మేనేజర్ స్వాతి లతోపాటు బదిలీపై మహబూబాబాద్ డిపోకు వచ్చిన నూతన డిఎం వి. కళ్యాణి, ఏవో రవీందర్, పిఓ డి. సైదులు, ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్లు నాగబండి కీర్తి, డాక్టర్ మన్మోహన్ సింగ్ లు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నాగబండి కీర్తి ఆర్టీసీ పై మంచి గేయాన్ని పాడి అందరినీ అలరించారు.

# వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి బాలసముద్రం ఫ్రీడం పార్క్ ప్రాంతం లో శానిటేషన్ పరిశీలన రామన్న పేట ప్రాంతం లో మురికి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం**

వరంగల్ బ్యూరో, 26 సెప్టెంబర్, ప్రభాత వార్త



వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధి లోని హన్మకొండ బాలసముద్రం ప్రాంతం లోని ఫ్రీడం పార్క్ సమీపం లో పలు ప్రాంతాల తో పాటు వరంగల్ పరిధి రామన్న పేట ప్రాంతం లో శానిటేషన్, ఇంజనీరింగ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నగరం లోని పలు ప్రాంతాలలో వరద నీరు నిలిచే అవకాశం ఉంటుందని అట్టి ప్రాంతాల్లో ఎప్పటికపుడు నీటిని తొలగించాలని అన్నారు.ఇదే ప్రాంతం లో జే సి బి నుండి టిప్పర్ లోకి తరలిస్తున్న చెత్త తరలింపు విధానాన్ని మేయర్ పరిశీలించారు. వరంగల్ పరిధి రామన్న పేట ప్రాంతం లో వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక వైపు ప్రాంతం లో వరద నీరు నిలిచిన నేపధ్యం లో ఆ ప్రాంతం లో పర్యటించి నీటిని తొలగించేలా అధికారులను ఆదేశించారు.పై నుండి వచ్చే వరద నీరు తో పాటు చెత్త చెదారం డ్రైన్ లలో పేరుకుపోవడం వల్ల నీరు నిలుస్తుందని వర్షాకాలం ముగిసేవరకు ఈప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని నీరు సాఫీగా వెళ్ళిపోవడానికి వీలుగా అవసరం మేరకు డ్రైన్ పై కప్పు తొలగించి చెత్తను తొలగించాలని ఈ పరిస్థితి పునరావృతం కాకుండా ఉండడానికి మురికి కాలువలు ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను నరేందర్ ఏ ఈ రాగి శ్రీకాంత్ శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ వర్క్ ఇన్స్పెక్టర్ కంటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ న్యూ శాయంపేట జంక్షన్ వద్ద ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఇతర అధికారులు, కుల సంఘాల నాయకులు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, కుల సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## కేయూ స్టూడెంట్స్ అఫైర్స్ డీన్‌గా ఆచార్య ఇస్తారి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ అఫైర్స్ డీన్‌గా జువాలజీ విభాగ ఆచార్యులు ఆచార్య ఎం.ఇస్తారి ని ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ఆచార్య ఇస్తారి గతంలో జువాలజీ విభాగ అధిపతిగా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా, వసతి గృహ సంచాలకులుగా, టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా పని చేశారు. 52జాతీయ 4అంతర్జాతీయ సదస్సులలో మొత్తం 130 పరిశోధన పత్రాలు సమర్పించారు. 10పేటెంట్ లు కలిగి ఉన్నారు. ఆయన పర్యవేక్షణలో 13మంది పరిశోధకులు పీహెచ్‌డీ పట్టాలు పొందారు. ఈసందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది. పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## ఆరో రోజు అలిగిన బతుకమ్మ

ప్రభాతవార్త గీసుకొండ.



బతుకమ్మ పండుగ అనేది తెలంగాణకు చెందిన మహిళల యొక్క ప్రత్యేకమైన పండుగ. దీనిని మన తెలంగాణ మహిళలు అంబరాన్ని అంటే విధంగా సంబరాలు చేసుకుంటారు. ఈ సంబరాలు నేటికీ ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ పండుగ 9 రోజుల ఉత్సవము. ఈనాటికి ఆరో రోజుకు చేరుకుంది. ఆరో రోజు బతుకమ్మ అత్యంత స్పెషల్ ఎందుకంటే పేరుకు తగిన విధంగా ఆరో రోజును "అర్రె " గా భావించి ఈరోజు ఆరాధన విలక్షణంగా చేస్తారు. ఈరోజును మహిళలంతా అమ్మవారిని ఖిఅలిగిన బతుకమ్మగా ఖి భావించి అమ్మవారికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. బతుకమ్మ ఉత్సవాలలో పంచమినాడు ఖిఅలిగిన బతుకమ్మగాఖి మరియు ఖిఅర్రెమ్ ఖి వ్యవహరిస్తారు. ఈరోజు బతుకమ్మను పేర్వకొండ, నైవేద్యాలు పంచకుండా ఉంటారు. ఈరోజు అలిగిన బతుకమ్మగా ఎందుకంటారంటే బతుకమ్మను పేర్చే సమయంలో బతుకమ్మకు ఒక మాంసపు ముద్ద తగిలి అపచారం జరిగిందట. అందుకే ఈరోజు బతుకమ్మ అలిగి ఏది తినదంటారు. కాబట్టి ఈరోజు సెప్టెంబర్ 26న పూలతో బతుకమ్మలను తయారు చేయరు. నైవేద్యం కూడా ఏది సమర్పిపించరు. బతుకమ్మ అలుక తీరాలని మహిళలందరూ కలిసి ప్రార్థిస్తారు. ఈ పండుగ ప్రతి ఏడాది భాద్రపద అమావాస్యతో మొదలై సద్దుల బతుకమ్మతో పూర్తి అవుతాయి. బతుకమ్మ పండుగ ఖి తంగేడు, గునుగు లాంటి పూలతోపాటు తీరక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చుతారు. ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాల్లో ఒక్కో రోజు,ఒక్కో విధంగా గౌరమ్మకు ప్రత్యేకమైన ప్రసాదాలు సమర్పిస్తుంటారు. ఆడపడుచులంతా ఒకరికొకరు వాయినాలు కూడా ఇచ్చుకుంటారు. బతుకమ్మ అంటే ఖిజీవితాన్ని ఆహ్వానించు ఖి అని అర్థం. ప్రకృతి భూమి నీరు మరియు మానవుల మధ్య సంబంధాన్ని పంచుకోవడం. ఈ పండుగను పాడిపంటలు మంచిగా పండినందుకుగాను మరియు పండే అందుకుగాను దేవతలకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ వచ్చే సంవత్సరం కూడా మంచి జరిగేటట్టు ఆశీర్వదించు తల్లి, అని ఆశీర్వాదము కోరుతూ జరుపుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ వెయ్యేళ్ల చరిత్ర కలిగి ఉంది. మరియు తెలంగాణ సాంస్కృతిక, సామాజిక, ఆత్మక ,జీవితంలో ఒక ముఖ్యమైన భాగము అని చెప్పవచ్చు. చారిత్రక కథనాల ప్రకారం కాకతీయ రాణి రుద్రమదేవి బతుకమ్మ పేరుతో ఈ పండుగను ప్రారంభించింది అని నమ్ముతారు. ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రత్యేకమైన పండుగ. ఇది మన రాష్ట్ర సాంస్కృతిక స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ఈ పూల పండుగ లేదా బతుకమ్మ పండుగ అంబరాన్ని అంటే విధంగా మన రాష్ట్ర మహిళలు సంబరాలు చేసుకుంటూ ఉన్నారు. ఈ సంవత్సరం మన తెలంగాణ ప్రజా ప్రభుత్వం మన రాష్ట్ర బతుకమ్మ పండుగను గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించే విధంగా ఒక ప్రత్యేకమైన ఆకర్షణను ఏర్పాటు చేయడానికి అనేక ప్రయత్నాలు అత్యంత కృషి చేస్తుంది. మన తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఈ సంవత్సరం మన పూల పండుగకు గిన్నిస్ రికార్డు సాధించాలని ఆశిస్తున్నారు.




## ఘనంగా"పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

**ఇంటర్ బోర్డు చే అధునాతన సేవలు : డిఐఈఓ**

ప్రభాతవార్త గీసుకొండ




వరంగల్ జిల్లాలోని గీసుకొండ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రగతి కోసం ఇంటర్ బోర్డు పలు అధునాతన, సాంకేతిక సేవలు ప్రారంభించిందని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా : శ్రీధర్ సుమన్ అన్నారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్ గారి ఆదేశానుసారము శుక్రవారం నాడు ఖిగీసుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, నిర్వహించబడిన తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశంలో పాల్గొని పలు అంశాలపై విస్తృత వివరాలు తెలియజేశారు. కళాశాలలో విద్యార్థుల, అధ్యాపకుల హాజరు పెరుగుదల కోసం ముఖ గుర్తింపు హాజరు ( ఎఫ్ ఆర్ ఎస్ ) ప్రారంభించారని, హాజరు తీసుకోవడంలో కచ్చితత్వాన్ని పెంచే అధునాతన పద్ధతిని ఇంటర్ విద్యా విభాగము అవలంబిస్తుందని తెలిపారు. విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కోవడానికి ఫిజిక్స్ వా లా, ఖాన్ అకాడమీ వంటి సాంకేతిక సంస్థలతో ఒప్పందం చేసుకొని ఆన్లైన్ తరగతులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కళాశాలలో వసతుల మెరుగుదలకు " అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను" ఏర్పాటు చేసుకొని, మైనర్ రిపేర్లు, ఆట సామాగ్రి తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రగతిని ఎల్లప్పుడూ సమీక్షి ంచుకోవాలని సూచించారు. కళాశాలలో నిర్వహించే అంతర్గత పరీక్షలు, పలు" క్రీడా సాంస్కృతిక" కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వపరంగా తీసుకునే చర్యల్లో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖిప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఖిశోభా దేవి, అధ్యాపకులు చందా రమణాకర్, మహేందర్, రాజ్ కుమార్ తదితరులు, " "అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్", టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తేనే బిల్లుల చెల్లింపు

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ 24,25,28,34,35,36 డివిజన్‌లలో అభివృద్ధి పనుల పరిశీలన**

వరంగల్ బ్యూరో, 26 సెప్టెంబర్ , ప్రభాత వార్త



వరంగల్ నగరంలోని అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపు జరుగుతుందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం గ్రేటర్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులు పూర్తయిన నేపథ్యంలో వాటికి బిల్లుల చెల్లింపుల కోసం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్గ్రేటర్ వరంగల్ పరిధిలోని 24 వ డివిజన్ లో,వార్త ఆఫీస్ వద్ద, 25వ డి మార్ట్ ప్రాంతాల్లో , 28 వ డివిజన్ సంతోషిమాతా గుడి వద్ద, 34వ ,35వ డివిజన్ శివనగర్, 36 డివిజన్ చింతల్ తదితర ప్రాంతాల్లో పర్యటించి డ్రైన్ లు, రోడ్ల నిర్మిత సంబంధ పనుల ప్రమాణాలను ఎం బి బుక్ ల ప్రామాణికం గా కొలతలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్ బాబు, ఏఈ హాబీబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీవర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



వచ్చే మూడురోజులపాటు వాతావరణశాఖ భారీవర్ష సూచన చేసిన నేపథ్యంలో జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నిశాఖల అధికారులకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారంఇంచార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ లతో కలిసి గూగుల్ మీటింగ్ నిర్వహించి గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులతో రివ్యూచేసి పలుఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ సూచనలుప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను ప్రతీశాఖ అధికారి తప్పక పాటించాలన్నారు.కాజ్‌వేలు, చెరువులు, వాగులవద్ద ఎవరూ ప్రయాణించకుండా చూడాలని,చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలని,కరెంట్ స్తంభాలు, రహదారులవద్ద నీరునిల్వ ఉంటే వెంటనే స్పందించాలని తెలియచేశారు.శిథిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అలాగేఅవసరమైనచోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులపట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగావాగులు, చెరువుల వద్దకు ఎవరూ వెళ్లకుండా చూడాలని సూచించారు.వర్షాలవల్ల నీరు కలుషితమై వ్యాధులు (డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్) ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీశాఖ అధికారులు తమ సిబ్బందితో సమావేశమై తగుఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. ఈవిషయమైప్రజలకు టామ్‌టామ్ ద్వారా సమాచారం అందించాలని, అలాగేమున్సిపల్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ప్రజలకు కంట్రోల్ నంబర్ తెలియజేయాలని, కలెక్టరేట్‌లో 24/7 కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం 9052308621 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# జనగామ వార్త

## అమ్మవారిని దర్శించుకున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

*జనగామ టౌన్, సెప్టెంబరు 26 (ప్రభాతవార్త) :*

జనగామ పట్టణంలోని రెడ్డిస్ట్రీట్ మీసేవ ప్రాంతంలోని శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రి వేడుకలు



భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వెస్ట్‌జోన్ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ శుక్రవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి సన్నిధిలో పేద పండితులు డీసీపీని ఆశీర్వదించగా, నిర్వాహకులు అజ్జు, రామినిక్రాంతి, సందీప్‌రెడ్డి, గూడూరుసాయి, ఎనగందుల శ్రీనివాసు తదితరులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.తరువాత డిసిపి మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ వేడుకలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్యదర్శనం పొందారు.

## నూతన మద్యం పాలసీ విడుదల

### - వివరాలు ప్రకటించిన ఎక్సైజ్‌శాఖ అధికారి అనిత

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ ప్రభుత్వం 2025-27 సంవత్సరాలకు గాను నూతన మద్యం పాలసీని విడుదల చేసినట్లు జనగామ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి అనిత శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియచేశారు. ఈసందర్భంగా ఎక్సైజ్ అధికారి అనిత మాట్లాడుతూ జనగామ జిల్లాలోని 50మద్యం దుకాణాలకు గాను దరఖాస్తుల స్వీకరణకు శుక్రవారం రోజు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, దుకాణాలలో 13మద్యం దుకాణాలు గౌడ వర్గానికి, 5మద్యం దుకాణాలు ఎస్సీవర్గానికి, ఒకమద్యం దుకాణం ఎస్టీ వర్గానికి రిజర్వేషన్ చేయబడిందన్నారు. కాగా, మద్యం దుకాణాలకోసం దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం నుండి అక్టోబరు 18వరకు ఉంటుందని, మద్యం దుకాణాలకోసం డ్రా 23వ తేదీనాడు జరుగుతుందన్నారు. మద్యం దుకాణాలకు సంబంధించిన దరఖాస్తులు జనగామ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో రూ.3లక్షలకు డీడీ లేదా చలాన్ 5ఎం, డీడీ 2 డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ ఆఫీసర్, జనగామ, సీపీఈ జనగామ, తెలంగాణ రాష్ట్రం, వారికి ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు 3, జతచేసి సమర్పించవలెనని తెలిపారు. గౌడ, ఎస్సీ, ఎస్టీ దరఖాస్తుదారులు వారికి కేటాయించిన షాపులకు తెలంగాణ ప్రభుత్వం జారీచేయబడిన కులధృవీకరణ పత్రం సమర్పించవలెనని,దుకాణాలు ఎంపిక ప్రక్రియను అక్టోబరు 23వ తేదీనాడు ఉదయం 11గంటలకు జిల్లా కలెక్టర్ లక్కీడ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి డ్రా జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలోని హైదరాబాద్‌రోడ్డులోని నందన్ గార్డెన్స్‌లో జరుగుతుందని ప్రకటనద్వారా వెల్లడించారు.



## దేవీ శరన్నవరాత్రుల్లో కుంకుమార్చన పూజ

*తరిగొప్పుల, సెప్టెంబరు 26 (ప్రభాతవార్త) :*

దుర్గా నవరాత్రులు పురస్కరించుకొని తరిగొప్పుల మండలకేంద్రంలో దుర్గామాత ఉత్సవసమితి నిర్వహిస్తున్న ఉత్సవాల్లో శుక్రవారం అమ్మవారు మహాచండి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి ఉపాసకులు సతీష్‌శర్మ సమక్షంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని భక్తితో అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు చేశారు. ఈ కుంకుమ పూజలో అమ్మవారి పవిత్ర నామాలను ఉచ్చరిస్తూ, ప్రతి నామానికి చిటికెడు కుంకుమను సమర్పిస్తూ, లలితా సహస్రనామం వంటి పారాయణాలను పఠిస్తూ, ప్రతి ఒక నామానికి కుంకుమను సమర్పిస్తూ అమ్మవారిని ఆరాధించారు. అనంతరం దుర్గా భక్త కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## పట్టుదలతో ఎదిగిన పల్లెటూరు యువకుడు

### - ఎస్ఐ అయ్యాడు డీఎస్పీగా..

### - డీఎస్పీగా ఎంపికైన చిట్ల ఆదిశేషురెడ్డి

*లింగాలఘణపురం, సెప్టెంబరు 26 (ప్రభాతవార్త) :*

కొంతమంది యువకులు ముందుయుగం దూతలు.. పావన నవజీవన బృందావన నిర్మాతలు అనే మాటకు నిదర్శనంగా నిలిచాడు ఈ యువకుడు.. కేవలం చదువు మీద మాత్రమే దృష్టిపెట్టి తాను అనుకున్న గోల్‌ను అందుకుని ఎందరికో ఆదర్శంగా నిలిచాడు.. డీఎస్పీగా ఎంపికై సమాజసేవ కోసం నడుం కట్టాడు.. జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన చిట్ల దేవేందర్‌రెడ్డి-అంజనీ దేవి దంపతుల కుమారుడు చిట్ల ఆదిశేషురెడ్డి పట్టుదలగా చదివి ఉన్నతమైన గ్రూప్-1 పరీక్షలు రాసి, ఉత్తీర్ణుడై ఇప్పుడు డీఎస్పీగా ఎంపికయ్యాడు. అతని కృషి, పట్టుదలచూసి చదువుల తల్లి పరవశించి పోయింది. ఆది సాధించిన ఘనతచూసి అతని తల్లిదండ్రులు పులకించిపోగా గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. నేటి యువత ఆదిశేషురెడ్డిని చూసి ఎంతోనేర్చుకోవాలని, అతన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు.కాగా, ఆదిశేషురెడ్డి నెల్లుట్లలో ఉంటూ సెయింట్‌మేరీ స్కూల్, జనగామలో ఒకటవ తరగతి నుంచి 6వతరగతి వరకు చదువుకున్నాడు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వెళ్లి పైతరగతులు కొనసాగించాడు. అక్కడ 7వ తరగతి నుంచి చదువుకున్నాడు. అక్కడ చదువుతున్నప్పుడు 10లో 600మార్కులకు 581మార్కులు సాధించి సత్తా చాటాడు.ఆ తర్వాత కాలంలో ట్రిబుల్‌ఐటీ, బాసరలో సీటు సంపాదించాడు. అటుపిమ్మట గ్రూప్-2 ఎగ్జామ్‌లో తన ప్రతిభను చాటి పరీక్షలో ఉత్తీర్ణుడై, సబ్‌ఇన్స్పెక్టర్‌గా ఎంపికై, వికారాబాద్ జిల్లా తాండూరులో విధులు నిర్వహిస్తూ ఉన్నారు. ఇంకా ఉన్నతస్థాయికి ఎదగాలనే పట్టుదలతో గ్రూప్-1 పరీక్ష రాసి తన కలను సాకారం చేసుకున్నాడు. డీఎస్పీగా ఎంపికై బాధ్యతలు స్వీకరించాడు.






## రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి రాక్షసపాలన కొనసాగుతోంది

### - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

*రఘునాథపల్లి, సెప్టెంబరు 26 (ప్రభాతవార్త) :*

కేసీఆర్ ప్రభుత్వంలో రైతురాజుగా బ్రతికాడని.. ఇప్పుడు రైతులపట్ల రాక్షసుడిలా రేవంత్‌రెడ్డి మారిపోయాడని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరోపించారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని ఇంటింటికి కేసీఆర్ పథకాలు ప్రచారంలోభాగంగా ఖిలాషాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డికి శిక్షపడడం ఖాయం అని, ఇన్ని రోజులు మాట్లాడని ముత్తయ్య నిన్నటి ప్రెస్‌మీట్‌తో రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. ఓటుకు నోటు కేసులో ఎ4 ముద్దాయి జెరూసలేం మత్తయ్య చేసిన సంచలన వ్యాఖ్యలు చాలా పెద్ద కుట్రను బయటపెడుతున్నాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ పార్టీని కూల్చడానికి కాంగ్రెస్, టీడీపీ పార్టీలు కలిసి పన్నిన దుర్మార్గపు పథకాలు ఇవాళ మళ్లీ వెలుగులోకి వచ్చాయన్నారు.మత్తయ్య చెప్పినట్టుగానే, టీడీపీపార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలను కొనాలని ప్రయత్నించగా, కాంగ్రెస్‌పార్టీ పరోక్షంగా మద్దతు ఇచ్చిందని, అంతేకాకుండా రేవంత్‌రెడ్డి తన రాజకీయ జీవితం కాపాడుకోవడానికి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పాడన్న అంశం చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన అంశం అన్నారు. ఇది కేవలం వ్యక్తిగత విషయం కాదని, తెలంగాణ రాజకీయాల భవిష్యత్తు, ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుగా నిలిచే విషయం అన్నారు.రేవంత్‌రెడ్డి మీద పూర్తిస్థాయి దర్యాప్తు జరగాలని, ఈ కేసులోని వాస్తవాలు బయటపెట్టడం చాలా అవసరం అన్నారు.అబద్ధాలతో కాలం గడుపుతున్న కడియం శ్రీహరి దమ్ముంటే రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేస్తే ఏ దండలు వేయాలో ప్రజలే నిర్ణయిస్తారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన బీఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాల్లో సత్తా చాటాలని, కాంగ్రెస్ చేసిన మోసాన్ని మనం చేసిన అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలన్నారు.మనమంతా కలిసి కట్టుగా పనిచేసి మళ్లీ బీఆర్ఎస్ పార్టీని కేసిఆర్ నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. కార్యక్రమంలో వై.కుమార్ గౌడ్, మునిపట్ల విజయ్, గూడ కిరణ్, కోర్ర రాజేందర్‌నాయక్, కావటి రాజయ్య, దేవర యాకయ్య, ఇమ్మడిశెట్టి రఘురాం తదితరులు పాల్గొన్నారు.






# భారీ వర్షాలకు తడిచిన మొక్కజొన్న

**-మొలకెత్తిన మొక్కజొన్నతో లబోదిబోమంటున్న అన్నదాత**

నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఆరు కాలం కష్టపడి పంట పండించి ఆ పంట చేతికిచ్చే సమయంలో వరుణ దేవుని ప్రతాపంతో తడిచి ముద్దయి మొలికెత్తిన మొక్కజొన్నతో లబోదిబోమంటూ రైతు కన్నీటి పర్యంతమైన సంఘటన నల్లబెల్లి మండలంలోని పలు గ్రామాలలో చోటుచేసుకుంది. గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మొక్కజొన్న పంట కోసి ఆరబెట్టిన సందర్భంగా పూర్తిగా తడిచి ముద్ద కావడంతో పాటు మొలకెత్తింది. దీంతో చేతికి అందిన పంట వర్షార్పణమయింది. పెట్టిన పెట్టుబడి సైతం బూడిదలో పోసిన పన్నీరులా మారిందని రైతన్నలు బోరున విలపిస్తున్నారు. పంట చేతికి వచ్చిందని ఆనందించే సమయంలోనే ఆ పంటను గద్ద ఎత్తుకు వెళ్ళిందని సామెతకు నిదర్శనంగా ప్రకృతి కన్నెర్ర చేయడం



శోచనీయమని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వందల హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు తెలంగాణ జాతీయ పండుగ అయిన బతుకమ్మ దసరా పండుగల కు ముందు భారీ వర్షాలు కన్నీటిని మిగిల్చాయని మరో మారు అప్పుల పాలు చేశాయని పలువురు అన్నదాతలు పేర్కొన్నారు. ఓ పక్క యూరియా బస్తాలు దొరకక ఇబ్బందులను ఎదుర్కొంటున్న అన్నదాతలకు మరో పక్క పండిన పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాల రూపంలో నష్టం



చేయడం అన్నదాతలకు పెట్టుబడి అప్పు పెనుబారంగా మారిందని మా ఆరుకాలం కష్టించి పండించిన పంట నష్టానికి పరిహారం ఎవరు అందిస్తారు అంటూ రైతన్న దిగులు చెందుతున్నాడు. ఏది ఏమైనాప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భారీ వర్షాల కారణంగా తడిచిన మొక్కజొన్న పంట విషయంలో తక్షణమే సంబంధిత వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట నష్టం పై అంచనా వేసి రైతులకు నష్టపరిహారం ఎకరాకు పెట్టుబడికి అనుగుణంగా ప్రకటించి అందజేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## మాధన్నపేట చెరువులో మహిళా మృతదేహం లభ్యం

నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని మాదన్నపేట చెరువులో ఓ మహిళా శవం ప్రత్యక్షమైంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని వెలికి తీశారు. బాంజిపేట శివారు నర్సునాయక్‌తండాకు చెందిన మహిళగా గుర్తించారు. మృతురాలు గురువారం ఇంట్లో నుండి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా శుక్రవారం తెల్లవారు జామునే కట్టపైన ఉన్న ఆలయంలో గంటను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. ఇట్టి విషయమై ఆలయ పూజారి గంట మాయమైనట్లు ఆలయ కమిటి సభ్యులకు తెలిపారు. వెంటనే పక్కనే గల చెరువులో మహిళా మృతదేహం కనిపించడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. సదరు మహిళా ఆత్మహత్య చేసుకుందా హత్యగావించబడ్డదా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది మృతురాలిని కొర్ర రాజమ్మగా గుర్తించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బతుకమ్మ ఆటకు మైదానాన్ని చదును చేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

పట్టణంలోని 11వ వార్డు అంగడి మైదానంలో నిర్వహించే బతుకమ్మ ఆట స్థలాన్ని చదును చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గంప రాజేశ్వర్ కోరారు. ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలు జరిగే అంగడి కూరగాయల మార్కెట్ గ్రౌండ్ గుంతల మయంగా మారి వర్షపు నీరు నిలిచి దయనీయ స్థితిలో ఉందన్నారు. ఇట్టి పరిస్థితి గురించి మున్సిపల్ కమీషనర్ సిబ్బందికి చెప్పినప్పటికి నేటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా గ్రౌండ్‌ను చదును చేసి మహిళలు బతుకమ్మ ఆడుకునేట్లు చేయాలని కోరారు.



## పూలే దంపతులు విగ్రహం ఏర్పాటు కోసం ఎమ్మెల్యేకు వినతి

నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



పట్టణంలోని నెహ్రూబ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఎదురుగా జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటు చేయడం కోసం అనుమతి ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతిలు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే దంపతుల జయంతి, వర్ధంతిలతో పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆ జంక్షన్‌కు పూలే జంక్షన్‌గా నామకరణం చేయడం జరిగిందన్నారు. గతంలో స్థానిక కమీషనర్‌కు కూడా వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి పూలే దంపతుల విగ్రహం కోసం అనుమతులిచ్చారు. ఇందుకు బీసీ సంక్షేమ సంఘం తరుపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు జీజుల సాగర్, మాజీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, బీసీ సంఘం ఆర్టీసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రవి, కడారి సురేష్‌యాదవ్, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, కౌన్సిలర్లు, ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## శవ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తిని బిక్షపతి తండ్రి బత్తిని బుచ్చి నరసయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం పరామర్శించడంతోపాటు అంతిమయాత్రలో పాల్గొన్నారు అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు. స్థానిక నాయకులు నానబోయిన రాజారాం, క్యాతం శ్రీనివాస్, గుమ్మడి వేణు, పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**-మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ**

చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



అతి త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిలు ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం స్థానిక రైతు వేదికలో శుక్రవారం చేపట్టారు. ఎన్నికల నిర్వహణ ఎలాంటి సందేహాలు, అనుమానాలు వంటి పలు అంశాలపైన మాస్టర్ ట్రేనర్లు, బాలాజీ రావు, సుధీర్‌బాబులు ఎన్నికల సిబ్బందికి అధికారులకు వివరించారు. ఈ మేరకు పాల్గొన్న జేడీఏ మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ కౌంటింగ్ విధానం ఎన్నికల ఫారాలు బ్యాలెట్ బాక్సుల వినియోగం వంటి మార్గదర్శకాలు ఉంటాయన్నారు. అందరి సమిష్టి కృషి, సమన్వయంతోనే ఎన్నికలు విజయవంతంగా జరుగుతాయన్నారు. ఎంపిడివో శ్రీవాణితో పాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మదన్నపేట చెరువుకట్ట గుడిలో గంటమాయం

నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని మాదన్నపేట చెరువుకట్టపై గల శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో గంటను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. ఈ ఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దీంతో ఆలయ కమిటి బాధ్యులు మాడిశెట్టి భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక సిఐకి ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు మాదన్నపేట చెరువు ఈతసంఘం అధ్యక్షుడు కొల్లూరి లక్ష్మినారాయణ, గోల్యానాయక్, ఆకుతోట రాజేందర్, రాకేష్, విజయ్, గండి సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పలువురు నాయకులు పెద్ది సుదర్శన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నర్సంపేట రూరల్ మండల ఎన్నికల పరిశీలకులు నామాల సత్యనారాయణ, కమిటీ కన్వీనర్ కోమాండ్ల గోపాల్‌రెడ్డి, సభ్యులు ఈర్ల నర్సింహరాములు, మోటూరి రవి, కొడారి రవి, భూక్య వీరన్ననాయక, కట్ల సుదర్శన్‌రెడ్డి, బండారి రమేష్‌లకు శుభాకాంక్షలు తెలిపిన సుదర్శన్‌రెడ్డి అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయిందని ఇట్టి విషయమై గ్రామాలలో ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయాలన్నారు.



# స్థానిక ఎన్నికల ప్రక్రియపై పిఓలు, ఏపీవోలు అవగాహన కలిగి ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై పిఓలు, ఏపీవోలు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పిఓలు, ఏపీవోలుకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సర్వం సన్నదంగా స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ చాలా ముఖ్యమైనదని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా న నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆర్ ఓ, ఏఆర్వోలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరో విడత రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించడంతో పాటు నిర్వహించిన శిక్షణపై ఎన్నికల సంగం సూచనలు మేరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ పద్దతిలో ఎన్నికలు ఉంటాయని పోలింగ్ కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ తదితర అంశాలను మాస్టర్ ట్రైనర్లు సమగ్రంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారని, ఏదేని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ శ్రీనివాస్, సిపిఓ బాబురావు, భూపాలపల్లి ఎంపీడీవో నాగరాజు, ఆర్వోలు, ఏ ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు

**ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



కొన్ని ప్రాంతాల్లో చెరువులు తెగిపోయాయని అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, అలాంటి వదంతులను ప్రజలు నమ్మకూడదని ఇరిగేషన్ డివిజన్ నంబర్–1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బసవ ప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం జిల్లా పరిధిలోని చెరువులు అన్నీ సురక్షితంగా ఉన్నాయని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని స్పష్టం చేశారు. సంబంధిత ప్రాంతాల్లో డీఈఈలు, ఏఈఈలు, లష్కర్లు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తమ పరిధిలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారుల నుంచి అందే సమాచారం తప్ప వేరే వదంతులను నమ్మవద్దని బసవ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ

**జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో**

**ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్ పూలమాల వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ ని స్మరించుకోవడం జరిగింది."చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం పోరాడిన ఆమె నిజమైన వీరవనిత అని అన్నారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. అని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు ఈ తరం వారికి ఆదర్శం" అని, వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అన్నారు. ఏఓ ఫర్హాన, ఆర్.ఐ లు రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐ లు, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికుల కోసం లక్కీడ్రా

**ఆర్టీసీ డిపో మేనేజర్ ఎ. ఇందు**

భూపాలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దసరా పండుగ సందర్భంగా బస్సులలో ప్రయాణం చేసిన ప్రయాణీకుల కోసం లక్కీ డ్రా పథకాన్ని నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి డిపో మేనేజర్ ఎ. ఇందు గారు తెలిపారు. గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు . సెప్టెంబర్ 27వ తేదీ నుండి అక్టోబర్ 6వ తేదీ వరకు దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ సెమీ డీలక్స్, డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి మరియు అన్ని ఏసి బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు వారి టికెట్ పై పేరు, ఫోన్ నెంబరు చిరునామా వ్రాసి ఆయా బస్ స్టేషన్ లో అమర్చిన బాక్సులలో వేయాలన్నారు అనంతరం ప్రాంతీయ కార్యాలయంలో అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో లక్కీడ్రా నిర్వహించబడుతుంది. ప్రతి ప్రాంతం నుండి ముగ్గురు లక్కీ డ్రా విజేతలు ఎన్నుకోబడతారన్నారు. మొదటి బహుమతి 25 వేల రూపాయలు రెండవ బహుమతి 15 వేల రూపాయలు మూడవ బహుమతి 10 వేల రూపాయలు నగదు రూపంలో అందించడం జరుగుతుందని ఈఅవకాశాన్ని తెలంగాణ ఆర్టీసీ ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఎ. ఇందు సూచించారు. దసరా పండుగ కోసం ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా హనుమకొండ–కాళేశ్వరం రూట్‌లో రోజుకు 10 బస్సులు, భూపాలపల్లి–గోదావరిఖని రూట్‌లో రోజుకు 5 బస్సులు నడిపిస్తుండగా, మొత్తం 6 రోజుల్లో 90 ప్రత్యేక బస్సు సర్వీసులు తిరగనున్నాయని తెలిపారు. ఒకవేళ రద్దీ పెరిగితే ఇతర రూట్లలో కూడా అదనపు బస్సులు నడుస్తాయని పేర్కొన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని డిపో మేనేజర్ సూచించారు.

## పరిష్కారం కానీ మైనింగ్ స్టాఫ్ మెడికల్ సమస్య

భూపాలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మైనింగ్ స్టాఫ్ కు చెందిన మెడికల్ సమస్య గుర్తింపు సంఘం మూలంగా పరిష్కారం కావడం లేదని ఐఎన్టీయూసీ మైనింగ్ స్టాఫ్ భూపాలపల్లి ఏరియా ఇన్చార్జ్ గడిపే చక్రపాణి ఆరోపించారు. పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గడిపే చక్రపాణి మాట్లాడుతూ మైనింగ్ స్టాఫ్, సింగరేణిలో రక్షణలో మరియు ఉత్పత్తి లో ముందు ఉండడం, ఏదైనా ప్రమాదం జరిగితే కేవలం మైనింగ్ సర్దార్ మరియు ఓవరమెన్ లను మాత్రమే బలి చేస్తు చార్జిషీట్లు, సస్పెండ్లు మరియు ఇంక్రిమెంట్ కూడా కోత విధించడం జరుగుతుందన్నారు. ఎవరైనా మైనింగ్ ఇన్స్పెక్టర్ గని సందర్శించి నపుడు ఓవర్ మెన్ సర్దార్ లను డిస్ట్రిక్ట్ లో ముందు ఉంచుతున్నారు. అలాంటి మైనింగ్ స్టాఫ్ ఆరోగ్యం బాగా లేదని మెడికల్ వెళ్లితే, మెడికల్ ఆఫీసర్ లు మెడికల్ అన్ఫిట్ చేయక పోగా, వారిని జనరల్ మజ్దూర్ లు గా మార్చి వారి యొక్క మనోభావాలను దెబ్బతిస్తున్నారు. సింగరేణి లో 30 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసు చేసి గుండె మరియు ఇతర అనారోగ్యాల కారణాలతో వెళ్లిన మైనింగ్ స్టాఫ్ ను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారు. రోజు కనీసం 30నుండి 20వందల ఉద్యోగులకు నిత్యం వారికి రక్షణ సూత్రాలు చెప్పి అమలు పరిచి షిఫ్ట్ మొత్తం వారితో ఉండి వారి భద్రత తమదిగ భావించి చేస్తే, సింగరేణిమాత్రం మెడికల్ లో చాలా అవమానం జరుగుతుందన్నారు. ఫిట్ ఫర్ సేమ్ సేమ్ జాబ్ అని ఓపెన్ కాస్ట్ లో కానీ, ఇతర విభాగాలలో సూపర్ వైజర్ అవకాశం ఉండగా, జనరల్ మజ్దూర్ ఇవ్వడం చాలా బాధాకరం, పువ్వులు అమ్మిన చోటే కట్టెలు అమ్మినట్టుగాఉంది జనరల్ మజ్దూర్ ఇవ్వడం మైనింగ్ స్టాఫ్ ను అవమానించడం తప్ప వారికి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో గానీ డ్యూటీ లో సమాజం లో గానీ ఒక మైనింగ్‌సూపర్ వైజర్ గా మంచి గుర్తింపు తెచ్చు కొని మెడికల్ కి వెళ్ళి తే మెడికల్ ఆఫీసర్ జనరల్ మజ్దూర్ గా పోస్ట్ ఇచ్చిఅవమానిస్తున్నారు. ఒక సూపర్ వైజర్ ఎంతో కష్టపడి తే గానీ ఆల్ ఇండియా డీజీఎంఎస్ సర్టిఫికెట్ ఇవ్వరు, అలాంటి సర్టిఫికెట్ ను అవమానిస్తున్నారు. ఇప్పుడైనాకార్పొరేట్ స్థాయిలో ఉన్న జాతీయ స్థాయి సంఘం, డైరెక్టర్ గారితో మాట్లాడి మైనింగ్ స్టాఫ్ కి న్యాయం చేయాలని మైనింగ్ స్టాఫ్ సోదరులు ఎదురు చూస్తున్నారు. మరల జరిగే మెడికల్ బోర్డు లో అన్యాయం జరగొద్దనీ కోరు కుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు జోగబుచ్చయ్య, రఘుపతి రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పసునూరి రాజేందర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు షేక్ హుస్సేన్, బొడ్డు అశోక్, రమేష్, బ్రాంచ్ సెక్రటరీలు కుడుదుల శంకర్, రవి కిరణ్ మరియు మైనింగ్ స్టాఫ్ సెంట్రల్ నాయకులు నరేడ్ల సంపత్, భరత్, సమ్మిరెడ్డి, ప్రకాష్, సుదర్శన్ గారు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు

చిట్యాల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో రజక సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మూసాపురి కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు, కేక్ కట్ చేశారు, అనంతరం సివిల్ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. టౌన్ అధ్యక్షుడు మూసాపూరి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుల కిరణ్, ఉపాధ్యక్షుడు కిషన్, మండల నాయకులు పాంద్రాల వీరస్వామి, ఉప్పుల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మైలారం గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడి పరకాల లలిత హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హాస్పిటల్ కి వెళ్ళి పరామర్శించారు. వారి వెంట మండల పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

భూపాలపల్లి మండలంలోని కొంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల మాజీ కన్వీనర్ రెంటాల విప్లవ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కార్యదర్శి శివనాత్రి వేణు హాజరై మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనపై రాజా కారుల నిజాం నిరంకుశ పాలనపై రజాకార్ల రాక్షసత్వం పై భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పుకణిక వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రేగళ్ల వంశ కృష్ణ రెంటాల రాజిరెడ్డి పట్టేము నాగులు తదితరులు పాల్గొన్నారు.



# కుమారులను చంపిన తల్లిని అరెస్ట్ చేసిన పోలీసులు

**-వివరాలు వెల్లడించిన**

**రూరల్ సీఐ సర్వయ్య**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో తన ఇద్దరు కుమారులను తల్లి హతమార్చిన విషదకర సంఘటన చోటుచేసుకుంది. మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సర్వయ్య తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పందుల శిరీష తన భర్త ఉపేందర్ తనను సరిగా పట్టించుకోవడం లేదని ఇతరులతో అక్రమ



సంబంధం కలిగి ఉన్నాడని అనుమానిస్తూ తన ముగ్గురు పిల్లలను తన అత్తమామ వద్దే ఉంచుతున్నాడని తాను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని తాను చనిపోతే పిల్లలు అనాధలు అవుతారని పిల్లలను చంపి తర్వాత తాను చనిపోదామని నిర్ధారించుకుంది. ఇందులో భాగంగా 15/01/2025న తనకు మూడవ సంతానంగా జన్మించిన నిహాల్(2)ను నీటి సంపులో పడేసి హతమార్చినట్లు ఒప్పుకుందన్నారు. ఈ నెల 24న ఇంట్లో ఎవరు లేని సమయంలో తన పెద్దకుమారుడు మనీష్‌కుమార్(5)ను నైలాన్ దారంతో మెడకు చుట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపినట్లు ఒప్పుకుందన్నారు. ఈ కేసులో అనుమానాస్పద మృతిగా కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ కేసు నమోదు చేసి తల్లిని విచారించగా నేరాన్ని ఒప్పుకుందని ఆమెను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపర్చడం జరుగుతుందని రూరల్ సీఐ సర్వయ్య తెలిపారు.

# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో పోషకాహార కిట్ల పంపిణీ

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోన క్షయ వ్యాది గ్రస్తులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సహకారంతో 52మందికి పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. డాక్టర్ విరాజిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్షయ వ్యాది ప్రొగ్రాం అధికారి డాక్టర్ విజయ్‌కుమార్, రెడ్‌క్రాస్ సొసైటి వైస్‌ప్రసిడెంట్ డాక్టర్ నెహ్రునాయక్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీ నయం చేయవచ్చని పెర్కొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటి ప్రసిడెంట్ వరప్రసాద్ మాట్లాడుతూ క్రమంతప్పని మందులతో పాటు మంచి ఆహారం తీసుకుంటే టీబీని అంతం



చేయవచ్చున్నారు. పంపిణీ చేసిన ఆహారం సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు విజయ, సొసైటి స్టేట్ మెంబర్ రవిచంద్రరెడ్డి, ట్రెజరర్ వెంకట్‌రెడ్డి, సభ్యులు వెంకన్న, కమ్యూనిటి ఆఫిసర్ బిక్షపతి, హెల్త్ ఆఫిసర్ గౌస్, అనిల్, సిబ్బంది నిలీమ, అశోక్, రాకేష్, జయరాం, అక్బర్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆమె చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన ధైర్యసాహసాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు కె.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మధుసూదనరాజు, విజయనిర్మల, మరియన్న, కిరణ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, సురేష్, దేశిరాంనాయక్, శ్రీనివాస్, కృష్ణవేణి, శ్రీమన్నారాయణ రెడ్డి, పవన్‌కుమార్, రాఘవరెడ్డి, రజకసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 61 వైన్స్‌లకు గెజిట్ నోటిఫికేషన్

**30 రిజర్వ్ 31 జనరల్**

**అక్టోబర్ 23న ఏబి గార్డెన్లో డ్రా**

**మహాబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతావార్త:**

రాబోయే రెండు సంవత్సరాలు మద్యం పాలసీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రో హిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. నూతన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం నియమ నిబంధనలను పూర్తిగా సరళతరం చేశారు మూడు లక్షల రూపాయలు ఉన్న ఎవరైనా టెండర్ వేసేలా నిబంధనలు మార్చారు మహబూబాబాద్ జిల్లాలో గత ఏడాది 59 వైన్సులు ఉండగా ఈ ఏడాది 61 కి పెంచారు గతంలో తొర్రూరు మున్సిపాలిటీలో 7 వైన్స్ ఉండగా ఈసారి 8 వైన్స్ లు అయ్యాయి. అలాగే కేసముద్రం మున్సిపాలిటీలో గతంలో మూడు వైన్స్ ఉండగా ఈసారి నాలుగు వైన్స్ లు అయ్యాయి మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో మూడు కౌంటర్ల ద్వారా మూడు ఎక్సైజ్ స్టేషన్లో పరిధిలోని వైన్స్ లకు అప్లికేషన్లు ఇవ్వడానికి తీసుకోవడానికి ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు టెండర్ ఫామ్ లో ఇస్తారు తీసుకుంటారు అప్లికేషన్ టెండర్ ఫామ్ గతంలో రెండు లక్షలు ఉండగా ఈ సంవత్సరం మూడు లక్షలు చేశారు 1 డిసెంబర్ 2025 నుంచి 30 నవంబర్ 20 27 వరకు వైన్స్ నిర్వహణకు వైన్స్ టెండర్లు నిర్వహించనున్నారు. మహబూబాబాద్ జిల్లాలో గతంలో 59 వైన్స్‌కు 2571 అప్లికేషన్ లు రాగా ఈ ఏడాది అరవై ఒక వైన్స్ లకు మూడువేల అప్లికేషన్ వస్తాయని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు

**వైన్స్ టెండర్లకు నియమాలు**

టెండర్ దారులు 3 లక్షల రూపాయలను డిపి ఈవో పేరున డిడి తీస్తే సరిపోతుంది. దాంతోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ , పాన్ కార్డు జిరాక్స్, ఫోరం తరఫున టెండర్ వేయదల్చుకుంటే ఫోరం రిజిస్ట్రేషన్ కాఫీ మూడు ఫోటోలు ఉంటే సరిపోతుంది ఇందులో ఆధార్ కార్డు పాన్ కార్డు లేకున్నా నెల రోజుల తర్వాత ఇస్తామని అండర్ టేకింగ్ లిఖితపూర్వకంగా రాసి ఇస్తే సరిపోతుంది. ఒక వ్యక్తి ఎన్ని టెండలైనా దాఖలు చేయవచ్చు.

**30 రిజర్వేషన్ 31 జనరల్**

మహబూబాబాద్ జిల్లాలో మొత్తం 61 వైన్స్ ఉండగా అందులో 30 వైన్స్ లు జనరల్ కు కేటాయించగా 31 వైన్స్ లు రిజర్వ్ చేశారు. అందులో 13వ వైన్స్ బీసీ గౌడ్ లకు ఐదు వైన్స్ లు ఎస్సీలకు , 11 వైన్స్ ఏజెన్సీకి, ఒక వైన్స్ నాన్ ఏజెన్సీకి కేటాయించారు. గౌడ్లకు మహబూబాబాద్ లో 5 దంతాలపల్లి లో ఒకటి మరిపెడలో ఒకటి తొర్రూర్ లో ఒకటి నెల్లికుదురు రెండు నరసింహన్నపేటలో ఒకటి, కొరవి లో ఒకటి, డోర్నకల్ లో ఒకటి వైన్స్ కేటాయించారు. ఎస్టీ ట్రైబల్ ఏరియాలలో బయ్యారంలో మూడు గార్లల్లో రెండు గూడూరులో మూడు కొత్తగూడలో రెండు గంగారంలో ఒకటి వైన్స్ కేటాయించారు. ఎస్సీలకు ఇనుగుర్తి తొర్రూరు కేసముద్రం మహబూబాద్ కురవి లో ఒక్కొక్కటి చొప్పున వైన్స్ కేటాయించారు. బీసీ ఎస్సీ ఎస్టీలు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుంది. అందుబాటులో లేకుంటే నెల రోజులకు ఇస్తామని అండర్ టేకింగ్ లిఖితపూర్వకంగా హామీ ఇస్తే సరిపోతుంది నెల రోజుల తర్వాత కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వకుంటే వైన్స్ రద్దు అవుతుంది.టెండర్ వేయడం ఎలా టెండర్ వేయదలచిన వారు డిపి ఈవో పేరు మీద ప్రభుత్వ చాలానా లేదా బ్యాంక్ డిడి తీసుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఎక్సైజ్ సూపరిడెంట్ కార్యాలయంలో సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు డిడి ఇచ్చి అప్లికేషన్ తీసుకొని నింపాలి. అప్లికేషన్ నియమ నిబంధన ప్రకారం నింపి అదే కార్యాలయంలో అక్టోబర్ 18 లోపు బాక్స్ లో వేయాలి. టెండర్ ఫామ్ లో ఎవరైనా ఏజెంటును ఆర్తరైజేషన్ పర్సన్ నియమించుకోవచ్చు. టెండర్ వేసేటప్పుడు అధికారులు ఒక హాల్ టికెట్ ఇస్తారు. ఆ హాల్టికెట్ టోకెన్ భద్రపరుచుకొని డ్రా ప్రదేశానికి వెళ్లవలసి ఉంటుంది.

**వైన్స్ టెండర్లకు వారు అనర్హులు**

21 సంవత్సరాలు లోపు వారు, ఎక్సైజ్ శాఖలో శిక్ష పడినవారు, ఎక్సైజ్ శాఖకు గతంలో రెవెన్యూ ఎగవేసిన వారు, గతంలో వైన్స్ నిర్వహణలో రెవిన్యూ ఎగవేసిన వాళ్ళు, కోర్టులో ఐపి దివాలా పిటిషన్ దాఖలు చేసిన వారు ఎక్సైజ్ శాఖకు పనులు లేక వేసిన గీత కార్మికులు అనర్హులు టెండర్ వేయడానికి వీల్లేదు

**23న ఏపీ గార్డెన్ లో డ్రా**

వైన్స్ షాపులకు టెండర్లు వేసిన అభ్యర్థులు, లేదా వారి ఆథరైజేషన్ ఏజెంట్లు అక్టోబర్ 23న మానుకోట లోని ఎస్పీ కార్యాలయ సమీపంలో ఉన్న ఏ బి గార్డెన్ ఫంక్షన్ హాల్ కు కు ఉదయం 7:30 గంటలకు చేరుకోవాల్సి ఉంటుంది. అక్కడ కలెక్టర్ సమక్షంలో అధికారులు ఉదయం 11 నుంచి వైన్స్ లకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారు. లాటరీ పద్ధతిలో వైన్స్ పొందిన వ్యక్తి అదే రోజు లేదా మరునాడు వైన్స్ టెండర్ లైసెన్స్ ఫీజులో 1/6 వంతు అంటే సుమారు 8 నుంచి 10 లక్షల రూపాయలు డిడి ఇవ్వవలసి ఉంటుంది. మిగిలిన లైసెన్స్ ఫీజును ప్రతి రెండు నెలలకు ఒకసారి చెల్లించవలసి ఉంటుంది లైసెన్స్ ఫీజు లు ఇలా ఉన్నాయి లైసెన్స్ ఫీజు లు ఒక్కొక్క వైన్స్ కు ఒక్కో విధంగా ఉంటాయి మహబూబాబాద్ జిల్లాలో జీరో నుంచి 5000 జనాభా ఉన్న 10 పైసలకు ఒక ఏడాదికి లైసెన్స్ ఫీజు 50 లక్షల రూపాయలు నిర్ణయించారు. అలాగే 5000 నుంచి 50 వేల జనాభా ఉన్న 37 వైన్స్ షాపులకు ఏడాదికి లైసెన్స్ ఫీజు 55 లక్షలు చెల్లించవలసి ఉంటుంది. అలాగే 50 వేల నుంచి లక్ష జనాభా ఉన్న 14 వైన్స్ షాపులకు ఏడాదికి 65 లక్షల రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. 50 వేల నుంచి లక్ష జనాభా ఉన్న మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వైన్స్‌కు ఒక్కొక్క వైన్స్ కు 60 లక్షల లైసెన్స్ ఫీజు నిర్ణయించారు.

**మున్సిపాలిటీలలో ఎక్కడైనా షాపు పెట్టుకోవచ్చు**

మహబూబాబాద్ జిల్లాలోని మున్సిపాలిటీలలో మంజూరైన వైన్ షాపును ఆ మున్సిపాలిటీ పరిధిలోని ఎక్కడైనా వైన్స్ నిర్వహించుకోవచ్చు అని ఆదేశాలు సరళతరం చేశారు గతంలో మునిసిపల్ వార్డులలో ఏ వార్డు లో కేటాయించిన వైన్స్ అదే వార్డులో నిర్వహించుకోవాలని నిబంధన ఉండేది. మహబూబాబాద్ కేసముద్రం తొర్రూరు మరిపెడ డోర్నకల్ మున్సిపాలిటీలలో వైన్స్ లు పొందిన యజమానులు ఆయా మున్సిపాలిలో పరిధిలో ఎక్కడైనా వైన్స్ నిర్వహించుకోవచ్చు .

**గుడి బడి మసీదుకు 100 మీటర్ల దూరంలో**

టెండర్లు లాటరీ పద్ధతిలో వైన్స్ పొందినవారు డిసెంబర్ ఒకటో తేదీన కచ్చితంగా వైన్స్ ఓపెన్ చేయవలసి ఉంటుంది గుడి బడి మసీదులకు వంద మీటర్ల దూరంలో వైన్స్ ఏర్పాటు చేసుకోవాలి. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ఉన్న విద్యాసంస్థలకు, ఎండోమెంట్లో నమోదైన దేవాలయాలకు, వక్కు బోర్డులో నమోదైన మసీదులకు, చర్చిల రిజిస్ట్రేషన్ ఉన్న వాటికి మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది . ప్రభుత్వ గుర్తింపులేని బడిగుడి మసీదులకు 100 మీటర్ల నిబంధన వర్తించదు. రెండు సంవత్సరాలకు ఆరు కోట్ల మద్యం వైన్స్ దక్కించుకున్న యజమానులకు రెండు సంవత్సరాల గాను ఆరు కోట్ల రూపాయల మద్యం సరఫరా వరకు 15 నుంచి 20!! మార్జిన్ లాభం ఉంటుంది. ఆరు కోట్ల రూపాయల మద్యం సరుకు దాటిన తర్వాత కేవలం 10 శాతం మార్జిన్ లాభం మాత్రమే ఇస్తారు. మద్యం షాపులపై రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ప్రభుత్వ అధికారులు ఫైనాన్స్ వ్యాపారాలు కన్ను వేశారు. లాటరీలో వైన్స్ దక్కించుకునే అదృష్టవంతుడు ఎవరో వేచి చూడాల్సిందే.

## ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు

తొర్రూరు సెప్టెంబర్ 26 ప్రభాతవా

ల్తయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నర్స య్యా ఆధ్వర్యంలో 5వ రోజు అట్ల బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్



లయన్ నరహరి సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ తీరొక్క పూలతో బతుకమ్మలు తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండగ అని, రకరకాల పువ్వులతో ఈ తొమ్మిది రోజులు పాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమే అని తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులను అందజేశారు. ఈ బతుకమ్మ సంబరాలలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కుందూరు రాజేందర్ రెడ్డి, జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరి శారద, పిడిజి లయన్ తమ్మెర లక్షీ మ్నరసింహారావు, జిఎంపి కో ఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, కూల్ గ్యాట్ డాక్టర్ కిరణ్ కుమార్, డిస్ట్రిక్ట్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న, రీజియన్ చైర్మన్ దామెర సరేష్, పిఆర్ సి తమ్మెర విశ్వేశ్వరరావు, రీజియన్ సెక్రెటరీ తంగేళ్లపల్లి వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్స్ అనుమాండ్ల మోహన్ రెడ్డి, మాదారపు వేణుగోపాల్, క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ నాళ్ళ కృష్ణమూర్తి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల రమేష్, క్లబ్ ఫాస్ట్ సెక్రెటరీ తమ్మి రమేష్, క్లబ్ జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, క్లబ్ జాయింట్ ట్రెజరర్ రమణారెడ్డి, డా. రాజు, క్లబ్ సభ్యులు డాక్టర్ సునీల్, క్లబ్ మహిళా సభ్యులు, సేవా తరుణి సభ్యులు పాల్గొన్నారు.

## కరాటే బ్లాక్ బెల్ట్ లో 5డాన్ రాజ్ కుమార్

తొర్రూరు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

గురు షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో ని బషారత్ గార్డెన్ లో కరాటే శిక్షణా శిబిరం



నిర్వహించారు. ఈ శిబిరం లో తొర్రూరు పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రాయపురం రాజ్ కుమార్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభను చాటడంతో పాటు కరాటే బ్లాక్ బెల్ట్ 5డాన్ సాధించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ నటుడు సుమన్ హాజరై ప్రతిభావంతులైన వారికి సర్టిఫికేట్లు అందజేశారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ తనకు సినీ నటుడు, సీనియర్ కరాటే మాస్టర్ సుమన్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ 5 డాన్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, తెలిపారు. తొర్రూరు పట్టణంలో ప్రతిరోజు కరాటే లో శిక్షణ అందిస్తానని తెలిపారు.

## కళాశాల రోడ్డు గుంతల పూడ్చివేత

గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డు గుంతలమయం కాగా డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రషర్ డస్ట్ పోసి చదను చేసారు. రెండు రోజుల క్రితం కళాశాలను సందర్శించిన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కళాశాల రోడ్డు దుస్థితిని పరిశీలించారు. తన స్వంతడబ్బు వెచ్చించి రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్పించి చదను చేయిస్తానని విద్యార్థులకు అదేరోజు హామీ ఇచ్చారు. కాగా ఇచ్చిన హామీ మేరకు రోడ్డుపై ఉన్న గుంతలను క్రషర్ డస్టుతో పూడ్చి చదును చేయించినట్లు మండల ఇంచార్జి బానోతు దేవేందర్ తెలిపారు. కళాశాల విద్యార్థుల సమస్యలపై డిఎస్ఎఫ్ఐ ఎప్పటికప్పుడు ధృష్టి సారిస్తుందని, కళాశాల వసతిగృహాల మంజూరుకు కూడా తమ సంఘం కృషి చేస్తున్నదని తెలిపారు.

## వీరనారి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి...

తొర్రూరు సెప్టెంబర్ 26 ప్రభాతవా

భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య లు అన్నారు. ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం



ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు వీరనారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆ నాటి పరిస్థితుల్లో దేశ్ముఖ్ ను ఎదిరించి భూమి నాది, పండించిన పంట నాది అని పోరాడిన వీరనారి ఐలమ్మ అని తెలిపారు. కౌలుకు తీసుకొని పంట సాగు చేసిన సమయంలో దేశ్ముఖ్, జాగిర్దారులను ఎదురించి ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాటపటిమ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కాందాడి అచ్చిరెడ్డి, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల సోమయ్య, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్, బచ్చలి లక్ష్మణ్, వెన్నెం సోమిరెడ్డి, ముద్దం మహబూబ్ రెడ్డి, దేవేందర్ రాజు, కల్లూరి కుశాల్, దీకొండ మధు, అభిరాం నాయక్, గూడెల్లి రామచంద్రయ్య, మహేష్ యాదవ్, మాచర్ల అరవింద్, రమేష్ నాయక్, మేఘ్య నాయక్, రమేష్, మధు, సతీష్, శంకర్, పాషా, కుంభం మహేష్, రాజు, పాల్గొన్నారు.

## ఆర్టీసీ యాత్ర దానం కు సహకరించాలి

కేసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవా

ఆర్టీసీ యాత్ర దానం కార్యక్రమానికి దాతలు సహకరించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. స్థానిక మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆర్టీసీ ప్రగతి నివేదిక పత్రికలనుఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానుకోట డిపో మేనేజర్ కళ్యాణి ఆధ్వర్యంలో చేపడుతున్న ఆర్టీసీ యాత్ర దానం కార్యక్ర మానికి స్వచ్ఛంద సేవా సంస్థలు, సంఘ సేవకులు, లయన్స్, రోటరీ క్లబ్ వారు సహకరించి పేద ప్రజలు, పేద విద్యార్థులు, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, రైతులు ఆర్టీసీ బస్సు ల ద్వారా ప్రయాణించేందుకు ఆర్థిక చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, గుగులోతు దస్రూ నాయక్, బండారు దయాకర్, బండారు వెంకన్న, పోలేపాక నాగరాజు, బానోత్ వెంకన్న, తరాల సుధాకర్, బానోత్ బాలు నాయక్, శేఖర్, బీల్య నాయక్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి స్థానిక హరిహర గార్డెన్ నందు నిర్వహించిన కేసముద్రం రైతు ఉత్పత్తిదారుల ద్వితీయ వార్షికోత్స వ సర్వసభ్య సమావేశంలో పాల్గొని రైతులకు పలు సూచనలు అందజేశారు. అదే విధంగా ఏ వన్ మైసూర్ బేకరీ ని ప్రారంభించారు. కల్వల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాజేష్ నిర్వహించిన శుభకార్యంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.






## యువకులు స్వశక్తితో ఎదగాలి

ఇనుగుర్తి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

యువకులు ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వశక్తితో ఎదగడం చాలా



సంతోషకరమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని వారాహి బిర్యానీ సెంటర్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను మాజీ సర్పంచ్ జాటోత్ అరుణ హరిచంద్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గుజ్జునూరి బాబురావు, బేతమల్ల చంద్రయ్య, చిన్నాల కట్టయ్య, గండు నాగయ్య, వల్లంల మురళి, మిట్టు నాయక్, గుండ్రపల్లి దేవేందర్, వెంకటేశ్వర్లు, బొల్లోజు శ్రీనివాస చారి, ప్రభాకర్, సురేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వీరానారి చాకలి ఐలమ్మ జయంతి

ఇనుగుర్తి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

భూస్వాములకు రజాకారులకు పెత్తందారి వ్యవస్థ పైన పోరాటం



చేసినటువంటి వ్యక్తి వీరనారి చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ ఆవరణలో గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల లో వారు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కొలిపాక నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, జాటోత్ హరిచంద్, చిన్నాల కట్టయ్య, బేతమల్ల చంద్రయ్య, గండు నాగయ్య, వల్లంల మురళి, మిట్టు నాయక్, సట్ల మల్లయ్య, ఓరుగంటి రాము, పాల్గొన్నారు

## వర్షాల రీత్యా అధికారులు అప్రమతంగా ఉండాలి : తహసీల్దార్

నెల్లికుదురు, సెప్టెంబర్ 26, ప్రభాతవా

వ్తాతావరణ శాఖ హెచ్చరికల మేరకు మూడు రోజుల వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందినే ఈ నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత దృష్ట్యా మండల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసీల్దార్ నరేష్ సూచించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రజల అత్యవసర పరిస్థితులు తప్ప ఎవరూ బయటకు వెళ్లరాదని, చేపలు పట్టడానికి గాని, పశువులను తీసుకొని గాని చెరువులు, వాగులు, వంకల వద్దకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదన్నారు. పాత ఇళ్లు లేదా కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు తక్షణమే సురక్షి త ప్రదేశాలకు వెళ్లాలని, అవసరమైతే సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయతీ భవనాలు లేదా స్థానికంగా ఏర్పాటు చేసిన షెల్టర్ లలో తాత్కాలికంగా ఆశ్రయం పొందవచ్చని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు తప్పనిసరిగా మండలంలో ఉండి పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.


# ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్ల సందడి

## బతుకమ్మ విగ్రహాల ముస్తాబు
## దశకంఠుడి కటౌట్ల తయారీ
## 29న సద్దులు-2న దసరా

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

మరో నాలుగు రోజుల్లో బతుకమ్మ సంబురాలు ముగియనుండగా సద్దుల బతుకమ్మ వేడుక ఆ తర్వాత దసరా పర్వదినం కూడా జరుపుకునేందుకు గ్రామాలు సిద్ధమవుతున్నాయి. మహాలయ అమావాస్య (పితృ అమావాస్య) ఈనెల 21 నుండి ప్రారంభం కాగా తీరొక్క పూలతో బతుకమ్మలు తయారు చేస్తూ ప్రతినిత్య మహిళలు సంబురాల్లో మునిగి తేలుతున్నారు. ఈనెల 29 నాటికి బతుకమ్మ వేడుకలు తొమ్మిదిరోజులు పూర్తవుతుండగా ఆరోజు సద్దుల బతుకమ్మ, వచ్చే నెల (అక్టోబర్)2న దసరా ఉత్సవాలు నిర్వహించనున్నారు. కాగా సద్దుల బతుకమ్మ వేడుకలకు గ్రామాల్లోని బతుకమ్మ ఘాట్లను ముస్తాబు చేసే పనిలో ఆయా గ్రామాల పెద్దలు, పంచాయతీ వర్గాలు మునిగిపోయాయి. మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మతల్లుల విగ్రహాలు కూడా ఉండగా వాటికి రంగులు వేసే పనులకు శ్రీకారం చుట్టారు. ఇక దసరా పర్వదినం రోజు గూడూరులో నిర్వహించే వేడుకలు గత కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేకతను సంతరించుకుంటున్న విశయం తెలిసిందే. రావణాసురుడి భారీ కటౌట్‌ను ఏర్పాటు చేసి బాణాసంచాతో దానిని పేల్చివేసే ప్రక్రియను మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు పెద్దెత్తున తరలివచ్చి తిలకిస్తుంటారు. హిందూ ఉత్సవసమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా రావణాసురవధ వేడుకను మరింత కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. దశకంఠుడి కటౌట్‌ను తయారు చేసే పనిలో బిజీ అయ్యారు. దసరా రోజు ఈ వేడుక ఒక భాగమైతే గ్రామాల్లోని బొడ్రాయిల వద్ద కూడా ఆరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామదేవతకు బోనం సమర్పిస్తారు. ఈమేరకు ప్రతి గ్రామంలో కూడా బొడ్రాయిలకు రంగులు వేసి ముస్తాబు చేస్తున్నారు. ఈసారి సద్దుల బతుకమ్మ ఎప్పుడు జరుపుకోవాలన్న సందేహాన్ని నివృత్తి చేస్తూ హిందూ ఉత్సవ సమితి తేదీలను ప్రకటించింది. ఈనెల 29న సద్దులు, అక్టోబర్ 2న దసరా జరుపుతున్నట్లు ప్రకటించింది.





## నియోజకవర్గ సాధన కమిటీ ఏర్పాటు

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే గూడూరును కూడా అసెంబ్లీ నియోజకవర్గంగా గుర్తించాలన్న డిమాండ్‌తో ముందుకెళ్లి భవిశ్యత్ పోరాటాల కార్యాచరణ రూపొందించేందుకు నియోజకవర్గ సాధన సమితి ఏర్పాటు ప్రక్రియకు తెరలేపారు. ఈమేరకు శుక్రవారం పలు రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలతో గూడూరులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గంగా గుర్తించేందుకు గూడూరు అన్ని హంగులు, అర్హతలు కలిగిఉందని, ప్రభుత్వాలు దీనిని పరిగణనలోకి తీసుకొని 2026లో చేపట్టనున్న పునర్విభజనలో గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా గుర్తించాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది. నియోజకవర్గ సాధన సమితి ఏర్పాటులో భాగంగా కన్వీనర్‌గా మెరెడ్డి సురేందర్, కోకన్వీనర్లుగా జోగ రణధీర్, నూకల సురేందర్, బీరం శ్రీపాల్‌రెడ్డి, చీదురు వెంకన్న, సలహాదారులుగా జలగం సంపత్‌రావు, కత్తి స్వామి, చెల్పూరి వెంకన్న, రూపిరెడ్డి వెంకటరెడ్డి, నూకల ఉపేందర్‌లను ఎన్నుకున్నారు. సాధనసమితి సభ్యులుగా అన్ని కుల సంఘాల, అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు ఉండాలని నిశ్చయించారు. కాగా నియోజకవర్గ సాధన పోరాటానికి మండలంలోని అన్ని రాజకీయపార్టీల నాయకత్వం, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల వారు తమ సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వాములు కావాలని కోరారు.



## ఐబి అధికారులు అప్రమత్తంగా ఉండాలి

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మండలంలోని చెరువులు, కుంటలను మండల ఐబి అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్‌శాఖ ఎస్ఇ రామకృష్ణ, ఇఇ వీరస్వామి ఆదేశించారు. గూడూరు మండలంలో శుక్రవారం వారు పర్యటించి పలు నీటి పారుదల ప్రాంతాలను పరిశీలించారు. బొల్లెపెల్లి శివారులో పాకాలవాగుపై నిర్మాణదశలో ఉన్న ఐడిసి స్కీంను పరిశీలించారు. కొన్ని సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోకుండా ఉన్న ఎత్తిపోతల పథకం ప్రారంభించేందుకు ఉన్న అవాంతరాలను తొలిగించే దిశగా స్థానిక అధికారులు ముందుకు సాగాలని సూచించారు. పాకాలవాగుపై చెక్‌డ్యాం నిర్మాణ ప్రతిపాదన ఉన్న ఏపూరు శివారులోని గబ్బిలాలమడుగు ప్రాంతాన్ని, అభివృద్ధి పనులు చేపట్టనున్న దామరవంచ శివారులోని ఊర చెరువు, బొల్లెపెల్లి శివారులోని చిన్నరావులచెరువులతో పాటు పాకాలవాగు వంతెన ప్రాంతాన్ని కూడా ఈ అధికారులు సందర్శించారు. వర్షానికి పాకాలవాగు ఉధృతి పెరిగే తరుణంలో మండలానికి చెందిన అన్నిశాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన జాగ్రత్తలు తీసుకొని ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని కోరారు. ఉన్నతాధికారుల వెంట గూడూరు డిఇ కిరణ్, ఎఇలు అనిల్, శ్రీదేవి ఉన్నారు.



## కళాశాలకు గైర్హాజరు కాకుండా చూసుకోవాలి

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

కళాశాల తరగతులకు విద్యార్థులు గైర్హాజరు కాకుండా వారి తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలని, అది వారి భాధ్యతగా భావించి నిత్యం కళాశాలకు వచ్చే విధంగా చూడాలని గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరుశురాములు విజ్ఞప్తి చేసారు. కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన పేరెంట్స్, లెక్చరర్స్ సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ప్రగతిని, వారి హాజరు శాతాన్ని తల్లిదండ్రులకు వివరించారు. కళాశాలలో సుశిక్షితులైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన మంచి విద్యను అందిస్తున్నామని, ఆటలతో పాటు ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ద్వారా సమాజిక స్ఫూర్తిని కలిగిస్తున్నామని అన్నారు. కాగా విద్యార్థులను ప్రతినిత్యం కళాశాలకు పంపించే భాధ్యతను తల్లిదండ్రులు తీసుకొని కళాశాల సక్రమ నిర్వహణకు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## మహాలక్ష్మీదేవిగా పూజలందుకున్న దుర్గామాత

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐదవ రోజు మహాలక్ష్మీదేవిగా అమ్మవారు భక్తుల పూజలందుకున్నారు. ఆకుపచ్చ, గులాబి రంగు వస్త్రాలతో అమ్మవారిని అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు



చేయగా కొన్ని చోట్ల సామూహిక లక్ష్మీ పూజలు నిర్వహించారు. గూడూరులోని సనాతన శివాలయంలో సహజసిద్ధంగా ఏకశిలపై కొలువై ఉన్న అమ్మవారిని కూడా లక్ష్మీదేవి రూపంలో అలంకరించి పూజలు నిర్వహించారు. సాయిబాబా మందిరం, నర్సంపేట రోడ్డులోని బేకరి వద్ద నిర్వహిస్తున్న నవరాత్రి వేడుకల్లో కూడా అమ్మవారిని లక్ష్మీదేవిగా అలంకరించి మెడలో కరెన్సీ నోట్ల దండలు వేసి పూజించారు. మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, నాయకపల్లి, తీగలవేణి గ్రామాల్లో ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్న అమ్మవారి మండపాల వద్ద కూడా శుక్రవారం లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారిని పూజించారు.

## గూడూరులో చాకలి ఐలమ్మ జయంతి

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధపోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 130వ



జయంతిని గూడూరులో శుక్రవారం జరుపుకున్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక కన్యకాపరమేశ్వరి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజకసంఘం అధ్యక్షుడు రాసమల్ల యాకయ్యతో పాటు రజకసంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు పాల్గొని నివాళులర్పించారు.

## నేడు పిఎసిఎస్ మహాజనసభ

*గూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

ఈనెల 27న గూడూరు పిఎసిఎస్ మహాజనసభ నిర్వహించనున్నట్లు చైర్మన్ చల్ల లింగారెడ్డి తెలిపారు. గూడూరులోని సంఘ కార్యాలయంలో ఆరోజు మధ్యాహ్నం 12 గంటలకు ఈ మహాజన సభ ఉంటుందని, పిఎసిఎస్ పరిధిలోని డైరెక్టర్లు, సభ్యులు సకాలంలో సభకు హాజరు కావాలని ఆయన కోరారు.

# నరకానికి నకళ్ళు ఈ ప్రధాన రహదారులు

**-నడవడానికి సైతం ఇబ్బంది పడుతున్న జంట గ్రామాల ప్రజలు**

**-పట్టించుకునే నాధుడు కరువు**



**నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

నాయకులు,పాలకులు, పల్లసీమలే దేశానికి పట్టుకొమ్మలని సభలలో సమావేశాలలో భావుటంగా ఉపోద్ఘాతాలతో లెచ్చరిస్తున్న పల్లె సీమల రహదారులు మాత్రం నరకానికి నకలుగా



నడవడానికి సైతం ఇబ్బందికరంగా మారి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మాటలకే పరిమితం అవుతున్న పాలకుల వాగ్దానాలు ఆచరణలో మాత్రం శూన్యంగా ఉన్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి రాంపూర్ జంట గ్రామాలకు రావలసిన ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. చిరుజల్లుకే చిత్తడి అవుతున్న పక్కా రోడ్లు, ఆపై భారీ వాహనాల రాకపోకలతో పూర్తిగా దెబ్బతిని నడవడానికి సైతం వీలు లేకుండా గుంతల మయంగా మారి ఈ ప్రధాన రహదారిని చూస్తే మురికిగుంతలా కనిపిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది నాయకులు సమీప గుట్ట ఎర్ర మట్టిని గుత్తేదారులుగా అవతారమెత్తి ఈ రహదారి గుండానే పలు ప్రాంతాలకు భారీ వాహనాలతో మట్టిని తరలిస్తున్నారు. దీంతో ఈ జంట గ్రామాల రహదారి గుంతల మయంగా మారిందని స్థానికులు పేర్కొన్నారు. ఈ భారీ వాహనాల రాకపోకల వల్ల ప్రధాన రహదారి దెబ్బతిన్నప్పటికీ సంబంధిత గుత్తేదారులు నాయకులు రహదారిని పక్కా రహదారిగా మార్చడం కోసం ముందుకు రాకపోవడం బాధాకరమని స్థానికులు వాపోయారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఈ ప్రధాన రహదారి మొత్తం గుంతల మయంగా మారి జంట గ్రామాలైన రాంపూర్ మేడపల్లి గ్రామాలకు బంధువులు స్థానికులు రావాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు. ఈ జంట గ్రామాలలో ఏదైనా అనారోగ్య సమస్య వస్తే 108 వాహనం త్వరగా రావాలంటే ఎన్నో ఇబ్బందులు కలిగిన సంఘటనలు ఎన్నో కళ్ళ ముందు ఉన్నాయని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం ఈ జంట గ్రామాల ప్రధాన రహదారిపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతా ప్రమాణాలతో పక్కా రహదారిని త్వరితగతిన పూర్తిచేయాలని జంట గ్రామాల ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## కళ్యాణికి కేయు ఉద్యోగ సంఘాల ఘన సన్మానం

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**

కేయూ దూరవిద్యా కేంద్రంలో విధులు నిర్వహిస్తు, సెప్టెంబర్‌లో పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా కేయు నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం, దూరవిద్యకేంద్రం ఉద్యోగుల సంఘం నాయకులు దండపంతుల కళ్యాణిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎన్జీవో సంఘం అధ్యక్ష కార్యదర్శులు నవీన్ కుమార్, వల్లాల తిరుపతి మాట్లాడుతూ దూరవిద్య కేంద్రం స్థాపించినప్పటి నుండి నేటి వరకు అలుపెరుగని సేవలు చేసి సంస్థ మనుగడకు పాటుపడినారని, గతంలో పనిచేసిన సేవలను గుర్తుచేస్తూ ఉద్యోగులు విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడుతున్నప్పటికీ ఫలితం అందడం లేదని, నేటికీ ఉద్యోగులు పదవి విరమణ చేసిన వారికి రావలసినటువంటి రెమ్యూనరేషన్లు సరిగా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగవ తరగతి ఉద్యోగులు తిరుమల్ సింగ్, వలి పాషా, కళ్యాణి, దూరవిద్య కేంద్రం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శాగంటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో ఒత్తిడికి శారీరకంగా మానసికంగా ఇబ్బంది పడుతున్నారని పై అధికారులు సమాన పనికి సమాన వేతనం అందించేలా కృషి చేయాలని ఉద్యోగుల భవిష్యత్తు గురించి ఆలోచించి ఉద్యోగులకు రావలసినటువంటి రెమ్యూనరేషన్ తక్షణమే వర్తింప చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్, దామోదర్, ప్రభాకర్, యూనస్, సుదయ్య,, గౌస్ పాషా, స్వరూప, సంగీత, వైశాలిని రెడ్డి, నర్మద, సల్మా, రాము, కొమరమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయిలమ్మ జయంతి వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద తెలంగాణ రజక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి టిఆర్‌విఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిఆర్‌విఎస్ కేయూ ఇంచార్జ్ కొరపల్లి రాజేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా బీసీజాక్ చైర్మన్ డాక్టర్ తిరుణహరిశేషు, తెలంగాణ రజక వ్యవస్థాపక అధ్యక్షులు కత్తెరపల్లి దామోదర్, బీసీ విద్యార్థి సంఘం ఫౌండర్ అధ్యక్షులు డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, ఆధ్యాపకులు మామిడి లింగయ్యలు వీరనారి ఐలమ్మ చిత్రపటానికి పుష్పాలంకరణ చేశారు. అనంతరం డాక్టర్ శేషు మాట్లాడుతూ ఐలమ్మ ఆశయ సాధనలోనే తెలంగాణ ఉద్యమం ముందుకు వెళ్లిందని ఆమె నేటి సమాజానికి దిక్సూచి అన్నారు. దామోదర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లిగా చిట్యాల ఐలమ్మని గుర్తించాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఈ వేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి రజనీకుమార్, డా.కొమురయ్య, జెట్టి రాజేందర్, పి.రామ్మూర్తి, రాష్ట్ర బీసీ నాయకులు శ్యామ్ యాదవ్, రఘుపతి, సిహెచ్.రమేష్, శ్రావణ్, స్వామి, నాగరాజు, పవన్ రమేష్ ,సతీష్, స్వామి, పాల్గొన్నారు.

## కేయూ యూత్‌వెల్ఫేర్ ఆఫీసర్‌గా డాక్టర్ రాధిక

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా బయో టెక్నాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) డాక్టర్ టి.రాధికను ఒక సంవత్సర కాలానికి నియమిస్తు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. డాక్టర్ రాధిక గతంలో వసతిగృహ సంయుక్త సంచాలకులుగా పని చేశారు. ప్రస్తుతం జాతీయ సేవాపథకం ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఉన్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది. పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాధికను అభినందించారు.

# చాకలి ఐలమ్మ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**త్యాగానికి, పోరాటానికి స్ఫూర్తి వీరనారి చాకలి ఐలమ్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

ఐలమ్మ పోరాటపటిమను, పట్టుదలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం ముందడుగు వేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపోరాట ఉద్యమ నాయకురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరును పెట్టి సమచితంగా గౌరవించినట్లు తెలిపారు. నాటి రోజుల్లో రజాకారులను, భూ స్వాములను ఎదిరించి పోరాడిన యోధురాలని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల తరఫున పోరాడిన వీరనారి ఐలమ్మ రజాకారులు, భూ స్వాములపై చేసిన పోరాటం దేశ చరిత్రలో ఎవరు చేయలేదని కాని నేడు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఆమె ఉద్యమ చరిత్రను కళారూపాల ద్వారా కాలేజీ క్షేత్రంలో మంత్రుల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టి అమలు చేయాల్సిన బాధ్యతను మనందరం తీసుకోవాలని ఆయన సూచించారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటాల ఫలితమే రాష్ట్ర ఏర్పాటుకు కారణమని వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ త్యాగానికి పోరాటానికి స్ఫూర్తి వీరనారి చాకలి ఐలమ్మ నిలిచారని తెలిపారు. చాకలి ఐలమ్మ జన్మదినాన్ని జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని ఆమె సింబల్ ఆఫ్ ఉమెన్ ఎంపవర్మెంట్ గా నిలిచారని తెలిపారు. నాటి రోజుల్లో పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేయడం చాలా గొప్ప సంఘటనని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను మన జీవితంలో పాటించాలని వారి త్యాగాలు నేటి తరానికి తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విదులు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ, జెడ్పిసీఈవో పురుషోత్తంలతో కలిసి శిక్షణ నోడల్ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ప్రతి ప్రశ్నకు ఎన్నికలకు సంబందించిన గైడెన్స్‌లో పొందుపర్చడం జరిగిందని, ఎన్నికల విధుల్లో ఎలాంటి సందేహాలు ఉన్నా మాస్టర్ ట్రైనర్స్‌ల వద్ద సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. నోటీఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావాలన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు ముందస్తుగా అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :



స్ఫూర్తిదాయకమైనది చాకలి అయిలమ్మ జీవితం అని కేయూ వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తెలిపారు. విశ్వవిద్యాలయ బి.సి.సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ అధ్యక్షతన ఆడిటోరియం ప్రాంగణంలోని సెల్ కార్యాలయంలో నిర్వహించిన"వీరనారి చాకలి అయిలమ్మ జయంతి" కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిదిగా రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో చాకలి అయిలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ చిర్రారాజు, అకుట్ అధ్యక్షులు ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, డాక్టర్ కే. అయిలయ్య సహా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా డాక్టర్ నిరంజన్ శ్రీనివాస్

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్" కామర్స్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ శ్రీనివాస్‌ను ఒక సంవత్సర కాలానికి నియమిస్తు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. డాక్టర్ నిరంజన్ గతంలో స్టూడెంట్స్ వెల్ఫేర్ సెంటర్ సంచాలకులు గా పని చేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది. పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన స్కై వై బ్రాంథ్ విద్యార్థులు

ప్రభాతవార్త సుబేదారి:

స్కై వై బ్రాంథ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు హనుమకొండ జిల్లా కబడ్డీ సబ్ జూనియర్ జట్టు కి ఎంపిక కావడం జరిగినది . ఈ సెలెక్ట్ అయిన విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ నిజామాబాద్ జిల్లా యందు నిర్వహించడం జరుగుతున్నది ఇందులో ఎంపిక అయిన విద్యార్థులు సంతోష్ హనుమకొండ డిస్టిక్ టీం కెప్టెన్ మరియు ఇతర క్రీడాకారులు చరణ్ సందీప్ కళ్యాణ్ గణేష్ సెలెక్ట్ కావడం జరిగినది ఈ సెలక్షన్స్ కావడానికి హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవనీయులు అజీజ్ ఖాన్ సార్ సారంగపాణి సార్ ఇతర జిల్లా కబడ్డీ పెద్దలు వీరిని అభినందిస్తున్న కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ లింగంపల్లి లక్ష ్మణరావు డైరెక్టర్ కృష్ణారెడ్డి డైరెక్టర్ వేణుగోపాలరావు డైరెక్టర్ సునీల్ డైరెక్టర్ రాజ్ కుమార్ డైరెక్టర్ భరత్ ఇతరులు అభినందిస్తూ పిల్లలకు ప్రోత్సహిస్తున్న కాలేజీ యజమాన్యం



## చాకలి ఐలమ్మ జయంతి లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 26



గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝూన్సీ రెడ్డి,టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు. సంబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతి చాకలి ఐల జన్మదిన వేడుకలనూ ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులుతెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గారి !!!!!!! జయంతి వేడుకలలో భాగంగా. ఈరోజు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ పోరాట దిగువను ప్రపంచానికి చాటి చెప్పిన తొలితరం సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ" గారి !!!!!!! జయంతి వేడుకలలో భాగంగా ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన,జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కార్యక్రమం.. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వారందరూ ఐలమ్మ గారికి నివాళులర్పించి,తెలంగాణ సాయుధ పోరాటంలో వారి తెగువను ఉద్యమస్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సంబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతిక తెలంగాణ ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అనీ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు,తొలి తరం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో ఐలమ్మ గారి పోరాట చరిత చెరగని అధ్యయమని,మహనీయుల ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో... తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ ఏ ఎం సీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ,మండల ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య నాయక్, మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ మరియు అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాలొగొన్నారు.

## ప్రకృతి అనుకూల జీవన విధాన పరిచయం బతుకమ్మతో

### వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీ ప్రియ

ధర్మసాగర్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):

సుస్థిర సమ్మిళిత అభివృద్ధిని ప్రకృతి అనుకూల జీవన విధానాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన విశిష్ట పండుగ బతుకమ్మ అని వ్యవసాయ శాస్త్రవేత్త తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘ మహిళా శాఖ వైస్ చైర్మన్ శ్రీప్రియ అన్నారు.మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు శుక్రవారం ముఖ్య అతిదిగా హాజరయ్యారు.టీజీఓ రాష్ట్ర నేత ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ రేవతి దేదీప్య అందించిన 50 వేల విలువ గల దుస్తులను కళాశాల బాలికలకు అందించారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న ఇరిగేషన్ ఇంజనీర్ పవిత్ర మాట్లాడుతూ సృష్టి అవిచ్ఛిన్నంగా కొనసాగడానికి మనకు బతుకుని ఇచ్చిన ప్రకృతికి కృతజ్ఞత తెలపడమే బతకమ్మ ఉత్సవ లక్ష ్యం అని అన్నారు.టిజిఓ మహిళా శాఖ కళాశాలను దత్తత తీసుకుంటున్నారు ప్రకటించారు.ఈ కళాశాల నుండి వృత్తి విద్యలో ప్రవేశించే వారికి ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ బత్కమ్మ పండుగ సందర్భంగా అతి సాధారణ కుటుంబం నుండి అసాధారణ స్థాయికి చేరుకున్న మహిళా అధికారులతో స్ఫూర్తి దాయక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ పరంపరలో శ్రీ ప్రియ పవిత్ర లు కళాశాల విద్యార్థులకు తాము ఎదిగిన తీరును వివరించి ప్రేరణ కలిగించినందులకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు.సాంప్రదాయ ఆట పాట లతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.యన్ యస్ యస్ అధికారి మంజుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు అజం బాబూరావు రాములు రవళి గోపాలకృష్ణ సదానందం వేణు చంద్రమోళి విద్యార్థులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులుగా మహానామ గోవిందు

సెప్టెంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులుగా హనుమకొండ నగరానికి చెందిన మహానామ గోవిందు ను నియమిస్తున్నట్లు హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ తెలిపారు. ఈ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మహానామ గోవిందు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, రాష్ట్ర పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కో కన్వీనర్ దళిత రత్న నత్తి కోర్నెల్, రాష్ట్ర కార్యదర్శి దబ్బేడ రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ తీసుకునే కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తానని ఆయన అన్నారు.

## ఆశావహుల్లో ఉత్కంఠ

( పరకాల ప్రభాత వార్త )

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వెళుతున్నట్లుగా ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం లేఖ రాయడం, అదే క్రమంలో దసరాలోపే షెడ్యూల్ విడుదలకు అవకాశం ఉండడంతో రిజర్వేషన్లపై ఆశావహులు టెన్షన్ మొదలైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియామక పదవులు దక్కకుండానే రెండేళ్లు గడిచిపోయింది. ఈక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కలిసి వస్తే పదవులు దక్కుతాయని ఆశతో ఆశావాహులు ఉన్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగి తమ అదృష్టాన్ని పరీక్షి ంచుకోవడానికి కసరత్తు ప్రారంభించారు. ఇప్పటికే ప్రభుత్వం జడ్పీ చైర్మన్ పదవుల్లో బీసీలకు 42 శాతం కేటాయించింది. 2019 రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకొని తాజా లెక్కల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేశారు. వంద శాతం ఎస్టీలు ఉన్న గ్రామాలు మళ్లీ వారికే రిజర్వేషన్లు చేసినట్లుగా తెలిసింది. కాగా ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయనే ఉత్కంఠ మొదలైంది. కాగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలో ఇప్పటికే నియోజకవర్గంలో సన్నద్ధత సమావేశాలు నిర్వహిస్తూ నాయకులు, కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపుతున్నారు.

**రిజర్వేషన్లపై నేతల ఆరా..**

స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రక్రియపై అధికార యంత్రాంగం పూర్తిచేస్తున్న క్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆశావహులు ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఎలా వచ్చాయనే దానిపై ఆరా తీస్తున్నారు. అధికారికంగా ప్రకటించే వరకు గోప్యంగా ఉంచాలని ఎవరైనా రిజర్వేషన్లు లీక్ చేస్తే కఠిన చర్యలు తప్పవనే సంకేతాలు ప్రభుత్వం అధికారులకు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలో అత్యంత గోప్యంగా రిజర్వేషన్ల ప్రక్రియను చూస్తున్నారు.

## దసరా సందడి

### దుకాణాల్లో పెరుగుతున్న రద్దీ

### కిటకిటలాడుతున్న మార్కెట్

(పరకాల ప్రభాత వార్త )

బతుకమ్మ, దసరా పండుగల సీజన్ ప్రారంభం కావడంతో దుకాణాలన్నీ కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి. మరో మూడు రోజుల్లో పండుగలు రానుండటం విద్యార్థులు, ఉద్యోగులకు సెలవులు కావడంతో మార్కెట్‌లు కిక్కిరిసి పోతున్నాయి.పరకాల పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా, బట్టల బజార్, ప్రధాన రహదారి లో ఉన్న షాపుల్లో ఎటు చూసినా జనాలతో పండుగ వాతావరణం కనిపిస్తున్నది.ముఖ్యంగా జనాల చూపంతా కొత్త బట్టలు కొనేందుకు పరకాల పరిసర ప్రాంతాల మండలాల నుంచి తరలి వస్తున్నారు.పట్టణంలో రెండు రోజుల నుంచి బట్టల దుకాణాలతో పాటు బ్యాంగిల్స్, చెప్పుల షాపులు, జనరల్‌స్టోర్స్, బంగారు తదితర దుకాణాలన్నీ కిటకిటలాడుతున్నాయి. వ్యాపార సంస్థల్లో గిరాకులు ఎక్కువ ఉండడంతో పట్టణమంతా విక్రయదారులతో సందడి సందడిగా మారింది.

# వీరనారి చాకలి ఐలమ్మ నేటి తరాలకు మార్గదర్శకం

## టిపిసిసి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను

పరకాల సెప్టెంబర్ 26 (ప్రభాత వార్త )



సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ నేటి తరాలకు మార్గదర్శకమని టి పి సి సి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ 130వ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ ఆనాడు నిరంకుశ రజాకార్లను దేష్ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యం పోరాడిన న వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్య శాలిగా పేరుగాంచిన చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకల ద్వారా వారి త్యాగాల స్మరించుకుంటున్నామని తెలిపారు. నాడు ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని, చాకలిఐలమ్మ ధైర్యం తెగువ చూపుతూ దేశ్ ముఖ్, రజాకార్ల గుండెల్లో భయం పుట్టిందని శ్రీను పేర్కొనారు.సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, పసుల రమేష్, దుబాసి వెంకటస్వామి, మడికొండ సంపత్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమోళి, ఏకు బొబ్బిలి,మోహన్ ,సదానందం, చంగల్ లలిత, శ్రీధర్,మహేష్, సంపత్, జితేందర్,జెమిని తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

పరకాల సెప్టెంబర్ 26( ప్రభాత వార్త)

స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు సూచించారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని రైతు వేదికలో ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకంగా మారుతుందని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అధికారులు జాగ్రత్తగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని చెప్పారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయని వివరించారు. ఇందులో ఒక దశలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక, రెండవ దశలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.ఎన్నికలు ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి ప్రిసైడింగ్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.టిఓటిలు రాజారాం శివకుమార్ మహేందర్ లు శిక్షణ ఇచ్చారు.



# ఘనంగా మన్మోహన్‌సింగ్ జయంతి వేడుకలు

పరకాల సెప్టెంబర్ 26 (ప్రభాత వార్త )



మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణల తోనే నేడు దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. పదేండ్లు యూపీఏ కూటమి తరపున ప్రధాన మంత్రిగా పని చేసి దేశానికి మరవలేని సేవలందించిన మచ్చ లేని నాయకుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 90వ దశకంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నత నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ మడికొండ శీను, పసుల రమేష్,దుబాసి వెంకటస్వామి, మడికొండ సంపత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమోళి,ఏకు బొబ్బిలి మోహన్, సదానందం, చంగల్ లలిత, శ్రీధర్,మహేష్,సంపత్, జితేందర్,జెమిని తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీపై కాంగ్రెస్ ఇంటింటి అవగాహన

పరకాల సెప్టెంబర్ 26 (ప్రభాత వార్త )

తమ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఏఐసీసీ చేస్తున్న ఓట్ చోరీ ఉద్యమానికి మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు అవగాహన కల్పించారు. యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కె,ఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు శుక్రవారం పరకాల పట్టణంలోని 56వ బూత్ లో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బొచ్చు కోమల జెమిని,జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ ఇంటింటికి ఓటు పరిశీలన చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బొచ్చు కోమల జెమిని మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఈసీపై ఉందని, కానీ ఎన్నికల సంఘం ప్రధాని మోడీ చేతిలో బందీ అయ్యిందన్నారు. దీంతో దేశ ప్రజల ఓటు హక్కు కాపాడటం కోసం పోరాటం చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. సిబిఐ, ఈడి, ఆదాయపు పన్ను విభాగం, రిజర్వ్ బ్యాంకు, స్టాక్ ఎక్స్‌ఛేంజ్ లాంటి వ్యవస్థలు మోడీ గుప్పెట్లో బిజెపి కోసం పని చేస్తున్నాయన్నారు. ఎన్నికల సంఘం కూడా బిజెపి కోసమే పనిచేస్తుందన్న విషయాన్ని రాహుల్‌గాంధీ కర్నాటకలోని మహాదేవపుర నియోజకవర్గం, మహారాష్ట్ర ఎన్నికల్లో జరిగిన అక్రమాలతో ప్రజల ముందు బయటపెట్టారన్నారు. ఎన్నికల సంఘం బిజెపికి వ్యతిరేకంగా ఉన్న వాళ్ల ఓట్లను తొలగించడంతో పాటు బిజెపికి అనుకూలంగా దొంగ ఓట్లను నమోదు చేసిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిజెపి ఎలక్షన్ ఏజెంట్ గా పని చేస్తుందని, కావున ఓట్ చోరీపై దేశ వ్యాప్త పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు అనంతరావు,రమేష్, బొచ్చు సంపత్, దశకోటి, బొచ్చు కవిత, కిషోర్,విజయ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

టేకుమట్ల సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త:



టేకుమట్ల మండల కేంద్రంలో రజాక సంఘం మండల అధ్యక్షులు చిలుక శంకర్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఆయన మాట్లాడుతూ. చాకలి ఐలమ్మ బహుజన హక్కుల కోసం పోరాడిన మహిళ ఉద్యమకారుని ఆమె పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలికటి రాజయ్య, జంగాలపల్లి సమ్మయ్య, వైనాల యశ్వంత్, శాస్త్రాల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఈనెల 24న జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూ జేఎఫ్)జిల్లా మూడవ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. కాగా శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూ జేఎఫ్) జిల్లా నూతన కమిటీ నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ నాయకులకు ఎమ్మెల్యే జిఎస్ ఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పనిచేయాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, అవినీతి అక్రమాలను వెలికి తీయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా వార్తలు రాయాలని సూచించారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూ జేఎఫ్) భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వర్ రావు, కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రటరీలుసుంకరి శ్రీధర్, తూటీచర్ల దుర్గయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి బండి కమలాకర్, జిల్లా నాయకులు పుల్ల సృజన్ తదితరులు ఉన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతినీ పురస్కరించుకొని చాకలి ఐలమ్మ విగ్రహానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచ్చితంగా పోరాటం చేసి, నాటి భూస్వాముల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందకరం, ఆమె యొక్క విరోచ్చిత పోరాటం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు కటకం జనార్ధన్, సెగ్గం సిద్దు, నూనె రాజు, గడ్డం కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందడుగు పడేనా...!?..

**ప్రారంభమైన ఎన్నికల అధికారులకు శిక్షణ.**

చిట్యాల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందడుగు పడినట్లేనని మండల ప్రజలు భావిస్తున్నారు. అయితే ఎన్నికలకు సంబంధించిన ప్రొసీడింగ్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో రెండేళ్లుగా ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్నికలపై ఆసక్తి ఉన్న వ్యక్తులు ఎదురుచూపులకు తెరపడనుందా.. అనే త్రిశంకు స్వర్గం తేలి ఆడుతున్నారు. ఈనెల 29న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేస్తుందనే అభిప్రాయానికి ప్రజలు వచ్చారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో 69 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటన జారీ చేయడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇది ఇలా ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం మండల అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశారు. తదనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం ప్రొసీడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. మండలంలో మొత్తం 30 698 ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 14878, మహిళలు 15818, ఇతరులు ఇద్దరు ఉన్నట్లు అధికారులు చెప్పారు. మండలంలో ఎంపీటీసీ ఎన్నికల కోసం 59 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 26 గ్రామపంచాయతీలకు గాను 218 వార్డులకు పోలింగ్ బూతులను ఏర్పాటు చేసినట్టు అధికారులు చెప్పారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై నిర్వహణ ఆధారపడి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. కార్యక్రమంలో తాహసిల్దార్ ఇమామ్ భాషా షేక్, ఎంపీడీవో జయశ్రీ, ఎంఈఓ కోడెపాక రఘుపతి, ఎంపీ ఓ రామకృష్ణ వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుని నిఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్**

భూపాలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ప్రజా పోరాటలకు స్ఫూర్తి చిట్యాల ఐలమ్మ అని, సెప్టెంబర్ 26 ఐలమ్మ 130వ జయంతి రాష్ట్రమంతా ఘనంగా నిర్వహిద్దామని ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చంద్రగిరి శంకర్ మాట్లాడుతూ...భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం , చిరస్మరణీయమని అన్నారు. భూస్వామ్య వ్యవస్థ కూకటి వేళ్లను పెకిలించి తరతరాల నిరంకుశ రాజుల బూజు దులిపిన రైతాంగ సాయుధ సంగ్రామానికి మొదలు ఓ సామాన్య స్త్రీ చేసిన ధైర్యమే అని అన్నారు. ఖిబాంచన్ నీ కాల్మొక్తాఖిఖి అంటూ దొరలకు బానిసలుగా బిడ్డలు బతుకుతున్న రోజులలో భూస్వాములు నాటి శ్రామిక జనం కష్టాన్ని పన్నుల రూపంలో దోచుకుంటూ అమానవీయంగా, రాక్షసంగా అణచివేత కొనసాగించారనీ ,అలాంటి నేలలో ఓ సామాన్య స్త్రీ దొరలకు ఎదురు తిరిగిందనీ, తనపై దాడి చేస్తే ప్రతిఘటించి, ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందనీ అన్నారు. ఐలమ్మ ఆశయాలను సాదిద్దామని, ఆమె ఆలోచనా విధానాన్ని కొనసాగిద్దమని, చంద్రగిరి శంకర్ తెలిపారు. ఒరుగంటి ఐలయ్య, బొడ్డుపెల్లి మల్లేష్ , గడ్డం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతినీ పురస్కరించుకొని చాకలి ఐలమ్మ విగ్రహానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాటం చేసి, నాటి భూస్వాముల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందకరం, ఆమె యొక్క వీరోచిత పోరాటం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు కటకం జనార్ధన్, సెగ్గం సిద్దు, నూనె రాజు, గడ్డం కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

## విజేందర్ మరణం ఏఐటీయూసీకి తీరని లోటు

భూపాలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



నిన్న గుండెపోటుతో అకాల మరణం చెందిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ మధు గాని విజేందర్ మరణం పార్టీకి, ఏఐటీయూసీ కి తీరని లోటు అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ కొనియాడారు. శుక్రవారం విజేందర్ భౌతిక కాయాన్ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమరయ్య భవన్లో ప్రజలు, కార్మికుల సందర్శనార్థమై ఉంచారు. కడసారిగా నాయకున్ని చూడడం కోసం కార్మికులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో తరలివచ్చి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించిన ఏఐటీయూసీ నాయకుడు అకాల మరణం చెందడం కార్మిక వర్గానికి తీరనిలోటని అన్నారు. ఆయన మన మధ్యలో లేకపోయినా ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. విజేందర్ అంతిమ సంస్కరణలు నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజేపెల్లి సుధాకర్ రెడ్డి, జి శ్రీనివాస్, ఆసిఫ్ పాషా, తోట రామచందర్, నూకల చంద్రమోళి, తోపాటు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటా జ్వరం సర్వే నిర్వహించాలి

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్26,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని కాలనీల్లో తప్పకుండా ఇంటింటా జ్వరం సర్వేను నిర్వహించాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ఇందిరానగర్ కాలనీలో ఫ్రైడే డ్రైడేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్వరం సర్వేలో జ్వరం ఉన్న వారికి సెంటర్‌కు పంపించి రక్తపరీక్షలు చేయించాలన్నారు. సీజనల్ వ్యాదులను అరికట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. డాక్టర్ నర్మద, ఆశాలు మమత, మాధవి, కళావతి, విజయ, సిబ్బంది పాల్గొన్నారు.



## దీపావళి బోనస్ రూ.1,03,000

భూపాలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



పి ఎల్ ఆర్ బోనస్ రూ.1,03,000 సాధనలో దీపావళీ బోనస్ సాధించిన బి ఎం ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ వెల్లడించారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తేదీ 25.09.2025సాయంత్రం 4:50 గంటలకు ప్రారంభమైన చర్చలు సుదీర్ఘంగా కొనసాగాయి. చర్చలు ఒక దశలో యాజమాన్యం దీపావళి బోనస్ రూ.98,500 వద్దే నిలదొక్కుకోవడానికి ప్రయత్నించింది. ఈ సందర్భంలో బి.ఎం.ఎస్ యూనియన్ నాయకులతో పాటు అందరు సమావేశం నుండి బయటకు రావడం. అనంతరం యాజమాన్యం తిరిగి చర్చలకు మళ్ళీ ఆహ్వానించడంతో సమావేశం కొనసాగింది.యూనియన్స్ పి ఎల్ ఆర్ దీపావళి బోనస్ పెరుగుదల కోసం గట్టిగా యాజమాన్యం తో ఒత్తిడి చేయడం ఫలితంగా, రాత్రి 1:00 గంట ప్రాంతంలో రూ.1,03,000 పి ఎల్ ఆర్ బోనస్ 9,250.రూ లుగా పెరుగుదల సాధించగలిగారు అంటే సంతోషం. ఈ విజయాన్ని సాధించడంలో అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ నాయకులు సుధీర్ గురుడే, సుజిత్ సింగ్, సింగరేణి నుండి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ టీఎస్ పవన్ కుమార్ కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కార్మికుల తరుపున తరఫున హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో బిఎమ్ఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలబోయిన సుజెందర్, బ్రాంచి కార్యదర్శి రేణుకుంట్ల మల్లేష్, రాసాకట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, అల్లం శ్రీనివాస్ రఘుపతి రెడ్డి, రాసకట్ల సాగర్, సదానందం, తాండ్ర మొగిలి బ్రాంచి నాయకులు ఒరమ్ లక్ష్మణ్ గారు, రాంచందర్ ,నాగుల రాజయ్య, రాజు పునీత్ అడపా రాజు కుమార్ , నాయకులు కార్యకర్తలు కార్మికులు సమావేశంలో పాల్గొన్నారు.

## దుర్గా మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని కేటీకే 6 ఇంక్లైన్, కేటీకే 5 ఇంక్లైన్, భూపాలపల్లి ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్ తో పాటు గణపురం మండలం బసవరాజుపల్లి శివారులోని కేటీకే 8 ఇంక్లైన్ మరియు బుద్ధారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన దుర్గా మాత పూజలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. అమ్మవారి కృపతో ప్రజలంతా దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే దుర్గా దేవీని వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, సింగరేణి కార్మికులు ఉన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి గడువు పెంపు

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్26,ప్రభాతవార్త:

2024-25 విద్యా సంవత్సరానికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంకు ఎస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తుల స్వీకరణ గడువు పొడగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి కె.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 19వరకు ధరఖాస్తుల గడువును పొడగించడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులకు రూ.20లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ప్రకటనపై హర్షం

**బయ్యారం,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబిసిలకు 42శాతం, ఎస్సి,ఎస్టీలకు 27శాతం, మొత్తంగా 69శాతం రిజర్వేషన్ ఇవ్వనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, జగ్గుతండా మాజీ ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న సంగది తెలిసిందే. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసిల ఎన్నికలు పూర్తి అయి రెండు సంవత్సరాలు కావోస్తున్నందున దీనిపై హైకోర్టు మూడు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలంటూ సెప్టెంబడర్ చివరి వరకు గడువు ఇస్తూ గతంలోనే ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన గడువు ముగిసే సమయం దగ్గర పడినా స్థానిక ఎన్నికలపై ఎలాంటి స్పష్టత రాలేదు. ఇది ఇలా ఉంటే తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్థానిక ఎన్నికల్లో 69శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు.

## బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**బయ్యారం,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**



నాటి తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల(చాకలి)ఐలమ్మ బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని మండలంలోని గంధంపల్లి గ్రామపంచాయతీలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, సాహసం తెలంగాణ అసిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటిచెప్పాయన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్, మురళికృష్ణ, సత్యనారాయణ, ఐలయ్య, లక్ష్మణ్‌నాయక్, మమత, లక్ష్మణ్, శ్రీను, జర్పుల శ్రీను, జగన్, రాము, వీరన్న, దేవోజి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-I పరీక్షల్లో 605ర్యాంక్ సాదించిన కళ్యాణ్

**బయ్యారం,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**



జీవితంలో కష్టపడితే సాదించలేదని ఏదీ లేదని ఒ పల్లెటూరి యువకుడు నూతనపాటి కళ్యాణ్ టిజిపిఎస్సి నిర్వహించిన గ్రూప్-1,2,3,4 పరీక్షల్లో ఏకంగా నాలుగు ఉద్యోగాల్లో అర్హత సాదించి షహభాష్ అని నిరూపించాడు. వివరాల్లోకి వెళితె బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందిన నూతనపాటి శ్రీనివాసరావు-సునిత దంపతుల కుమారుడు నూతనపాటి కళ్యాణ్, ఇటీవల టిజిపిఎస్సి నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో 605ర్యాంక్ సాదించి ఎంపిడివోగా అర్హత సాదించాడు. అంతేగాకుండా గ్రూప్-2 పరీక్షలో 194వ ర్యాంక్‌తో అసిస్టెంట్ స్టాటికల్చర్ ఆఫీసర్‌గా, గ్రూప్-3 పరీక్షలో 384వ ర్యాంక్ సాదించి రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్‌గా అర్హత సాదించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చరిత్రలోనే అన్ని ఫార్మట్లలో ఒకేసారి అర్హత సాదించి రికార్డు సృష్టించాడు. దీంతో కళ్యాణ్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కళ్యాణ్ సాదించిన విజయాల పట్ల గ్రామస్థులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## పందిపంపుల ఫీడర్‌ను ప్రారంభించిన విద్యుత్‌శాఖ ఎస్.ఈ

**బయ్యారం,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**



మండలంలోని 33/11కె.వి కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి అల్లిగూడెం ఫీడర్ ఓవర్‌లోడ్ కారణంగా ఇబ్బందులు పడుతున్న వేళ విద్యుత్‌శాఖ నూతన 11కెవి ఫీడర్‌ను పందిపంపుల గ్రామంలో 25లక్షల వ్యయంతో ఫీడర్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఫీడర్‌ను శుక్రవారం జిల్లా విద్యుత్‌శాఖ ఎస్.ఈ విజయేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఫీడర్ 11కెవి అల్లిగూడెం ఫీడర్‌లోడు తగ్గడంతో పాటు ఓల్టేజ్ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో 11కెవి అల్లిగూడెం ఫీడర్ మీద అల్లిగూడెం, కస్తూరి నగరం, పందిపంపుల, బోటితండా, బీమ్లాతండా గ్రామాలు ఉండేవి. ప్రస్తుతం ఫీడర్‌ని విభజించడం వలన అల్లిగూడెం ఫీడర్ మీద అల్లిగూడెం, రెడ్యాతండా, జగత్రావుపేట, కస్తూనినగర్ గ్రామాలు ఉన్నాయన్నారు. నూతన 11కెవి పందిపంపుల ఫీడర్‌తో బీమ్లాతండా, పందిపంపుల, బోటితండా, బీరోని మడవ గ్రామాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ విజయ్, ఏడిఈ రమేష్, లోకనాథ్‌రెడ్డి, ఏఈ సుమన్, ఇతర విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవం

**గార్ల,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**




సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గార్ల మండలకేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రాజకుమారి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒక చోట పెట్టి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు చాంప్ల, ప్రసాద్‌రావు, సత్యనారాయణ, సోమన్న, జోగియా, నాగేశ్వరరావు, శ్రీనివాస్, రాంబాబు, సుజాత, వెంకటరమణ, రాకేష్, లక్మాలాల్, నాన్‌టీచింగ్ స్టాఫ్ తాజుద్దిన్, ముత్తయ్య, సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సొసైటి చైర్మన్ పరామర్శ

**గార్ల,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**

మండలంలోని శేరిపురంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ ఉప సర్పంచ్ వట్టం వెంకన్న కుటుంబ సభ్యులను శుక్రవారం సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు వట్టం బేబి, వట్టం కొండల్‌రావులను పరామర్శించి ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోతు కిషన్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చాంద్‌మాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**చిన్నగూడూరు,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని దాశరథి ప్రాంగాణం నందు ఎస్సి సాధన సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పసునాది విజయ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రధర్, తెలంగాణ ఉద్యమకారుడు చిత్తారి సోమన్న, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు చందులాల్ నాయక్, టిజెఎసి మండల కన్వీనర్ గాడిపెల్లి అనిల్‌లు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో దొరల, భూస్వాముల, పెత్తందారుల వెట్టిచాకిరికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచారికి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎదురించిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. నేటి తరం మహిళా లోకానికి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు గాడిపెల్లి జీవన్, కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు బత్యం రమేష్, గాడిపెల్లి సుమన్, సతీష్, నాగన్న, యాకుబ్, రవి, కృష్ణ, శ్రీను, సైదులు పాల్గొని నివాళులు అర్పించారు.

## జిల్లా కోర్టులో బతుకమ్మ సంబరాలు

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్26,ప్రభాతవార్త:**



సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కోర్టులో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి, మహిళా న్యాయవాదులు కాసాని మౌనిక, ప్రవీణ, కోర్టు మహిళా ఉద్యోగులు తీరొక్క పూలతో బొడ్డెమ్మను పేర్చి బతుకమ్మల చుట్టూ ఆడిపాడారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి, అధనపు జూనియర్ జడ్జి కృష్ణతేజ్ కొబ్బరికాయలు కొట్టి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌చందర్, సిద్ధార్థ, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**నల్లబెల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి (చిట్యాల) ఐలమ్మ అని నల్లబెల్లి తాసిల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను స్థానిక రజక సంఘం రాపాల లక్ష్మీ మ్రనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాసిల్దార్ మాట్లాడుతూ.. తొలి దశ తెలంగాణ సాయుధ పోరాట సమయంలో నాటి దొరలకు వ్యతిరేకంగా పోరాడిన నిప్పు కనిక వీరనారి చాకలి ఐలమ్మ అని ఆమె ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల గౌరవ అధ్యక్షుడు నాగెల్లి మొగిలి, మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి,మండల నాయకులు వైనాల సార మల్లయ్య శంకరయ్య ఆవునూరి రమేష్ నల్లబెల్లి గ్రామ రజక సంఘం ప్రధాన కార్యదర్శి వైనాల రాజు వర్షిత్ పద్మశాలి సంఘం నాయకులు ఉడత రాజు గ్రామ రజక సంఘం నాయకులు జితేందర్ కిషోర్ రాజు వెంకటేశ్వర్లు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## లింగాపురం బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం గ్రామంలో బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో ఎన్నిక చేపట్టారు. కమిటీ అధ్యక్షునిగా వేములపల్లి కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా అజ్మీర మోహన్, తిక్క హరీష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మేరుగు శంకర్‌లింగం, ప్రధాన కార్యదర్శిగా గోపతి ఎల్లయ్య, అధికార ప్రతినిధిగా ముత్యాల రంజిత్, కార్యదర్శిగా మూగాల కమలాకర్, కోశాధికారిగా నిమ్మనబోయిన వీరయ్యలు ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా మరికొంత మంది ఉన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలో కొత్త, పాత, అనేది లేకుండా కార్యకర్తలు, నాయకులంతా, ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నందున కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నమిండ్ల సురేష్, మహిళా ఉపాధ్యక్షురాలు ఉమా అశోక్, సొసైటి వైస్ చైర్మన్లు మేరుగు యాకయ్య, వేములపల్లి రాజ్‌కుమార్, కట్టయ్య, అజ్మీర రాములు, బొట్టుపల్లి కుమార్, భాస్కర్, తప్పెట రాజేందర్, బొంత అశోక్, పుట్ట భద్రయ్య, తదితరులు ఉన్నారు.

## ఘనంగా వీరనారి ఐలమ్మ జయంతి వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త




తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. 130వ జయంతిని పురస్కరించుకొని రజక కుల పెద్ద చాపర్తి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిందన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని హక్కుల సాధనకై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ బాధ్యులు మర్రి సురేష్, ఉప్పుల రాజ్‌కుమార్, మర్రి మధూకర్, స్థానికులు గట్ల కృష్ణయ్య, వరకాల కొమురయ్య, మడుప రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, అరుణ్‌కుమార్, మండల మల్లయ్య, చిరుతం రాజు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1,55,500లతో అమ్మవారికి అలంకరణ..

టేకులపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 5వ,రోజున అమ్మవారు శ్రీమహాలక్ష్మి అవతారం సందర్భంగా టేకులపల్లి బ్రహ్మం గారి వీధిలో బిఆర్ఎస్‌వి యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రూ.1,55,500 వందల రూపాయలతో అమ్మవారిని అలంకరించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దొంగలు వచ్చారంటూ గ్రామస్తుల భయాందోళన

చెన్నారావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

అర్ధరాత్రి పూట గ్రామంలోకి దొంగలు వచ్చారంటూ గ్రామస్తులు ఆందోళన గురైన సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో గురువారం అర్ధరాత్రి నెలకొంది. పొద్దంత వివిధ పనులకు వెళ్లి వచ్చిన గ్రామస్తులు రాత్రికి నిద్రలో ఉన్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి 12 దాటాక 2 గంటల ప్రాంతంలో సమీప హర్యానాయక్, లచ్చినాయక్, తేజావత్, భీమ్లాతండాలతో పాటు గ్రామంలోకి గుర్తుతెలియని కొంత మంది దొంగలు ప్రవేశించారనే సమాచారం దావణంలా వ్యాపించింది. దీంతో గ్రామస్తులు అర్ధరాత్రి మొదలుకొని ఒకరికొకరు సమాచారం చేరవేసుకున్నారు. అక్కడికి వచ్చారు. ఇక్కడికి వచ్చారని ప్రచారం ఎక్కువ కావడంతో గ్రామస్తులంతా నిద్రలేకుండా మేలుకువగా ఉన్నారు. ఇదే క్రమంలో అర్ధరాత్రి పెట్రోలింగ్ వాహనంలో పోలీసులు రావడంతో మరింత భయభ్రాంతులకు గురయ్యారు. దొంగలు వచ్చారన్న సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు గ్రామంలో తండాల్లో గస్తీ తిరిగి ప్రజలను అప్రమత్తం చేశారు.

**-వదంతులు నమ్మొద్దు: ఎస్ఐ రాజేష్‌రెడ్డి....**

గ్రామంలోకి కొంత మంది గుర్తు తెలియని దొంగలు వచ్చారనే వదంతులను ప్రజలు నమ్మకూడదని ఎస్ఐ రాజేష్‌రెడ్డి ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ఇటీవలే ఇతర ప్రాంతాల్లో ఇలాంటి దొంగతనాలు జరుగడంతో గ్రామస్తులు బయపడిఉంటారన్నారు. అయినప్పటికి అప్రమత్తంగా ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చినా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## అక్టోబర్ 18 లోపు మద్యం షాపుల వేలంలో పాల్గొనుటకు దరఖాస్తులు సమర్పించాలి.

**ఖమ్మం జిల్లాలో 116 మద్యం దుకాణాలకు లైసెన్స్ దరఖాస్తుల ఆహ్వానం**

**ప్రతి దరఖాస్తుకు మూడు లక్షల రూపాయల నాన్ రీఫండబుల్ ఫీజు ఎక్సైజ్ సూపరిన్టెన్డెంట్ నాగేంద్ర రెడ్డి.**

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా మద్యం షాపుల నిర్వహణకు ఆసక్తి గలవారు అక్టోబర్ 18 లోపు దరఖాస్తులు దాఖలు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202527 సంవత్సరానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 116 మద్యం షాపుల వేలం కొరకు స్వీకరించే దరఖాస్తులను అక్టోబర్ 18 వరకు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తుదారుడు మూడు లక్షల రూపాయలను డిడి / చలాన్ రూపేన చెల్లించాలని, ఈ సొమ్ము తిరిగి చెల్లించబడవని అన్నారు.దరఖాస్తుదారుడు జిల్లా మద్యపాన నిషేధ అధికారి, ఖమ్మం పేరిట డిడి తీయాలని, దరఖాస్తుతో పాటు పాన్ కార్డు, ఆధార్ కార్డు సెల్ఫ్ సర్టిఫైడ్ కాపీ, కుల ధ్రువీకరణ పత్రం జత చేయాలని, దరఖాస్తులను ఖమ్మం కొత్త కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న ఎక్సైజ్ స్టేషన్ నందు సమర్పించాలని ఆయన తెలిపారు.మద్యం షాపుల దరఖాస్తులను ఖమ్మం లోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్ నందు అక్టోబర్ 23న ఉదయం 11.00 గంటలకు డ్రా ద్వారా కేటాయించడం జరుగుతుందనిఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల లో భాగంగా కుంకుమ పూజలు నిర్వహించారు

ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని దేవి శరన్నవరాత్రుల భాగంగా శుక్రవారం రాత్రి కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రుల్లో కుంకుమ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు దానిలో భాగంగా రాత్రి కుంకుమ పూజలకు ఉపక్రమించారు మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మహాలక్ష్మి దేవి దేవి రూపంలో అమ్మవారు

దమ్మపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రం



దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్‌లో అమ్మవారు భక్తులకు , మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం మహాలక్ష్మి దేవి దేవి రూపంలో ఉన్న అమ్మవారిని భక్తులుదర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమపూజలు, అలంకరణలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. అమ్మవారిని పలువురుదర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. బతుకమ్మల వద్ద మహిళలు ఆడి పాడారు.

## బస్టాండ్ తనిఖీ చేసిన మేనేజర్ సునీత

అశ్వరావుపేట రూరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఇటీవల నూతనంగా సత్తుపల్లి డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన



ఊటుకూరి సునీత శుక్రవారం అశ్వారావుపేట బస్టాండ్ సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. బస్టాండ్ ప్రాంగణమంతా కలియ తిరిగి కార్గో ఏజెంట్ కు తగు సూచనలు చేశారు. ఆటోలు ఇన్గేట్ వద్ద బస్సులు లోపలికి రాకుండా అడ్డుగా ఉంచడం మంచిది కాదని ఆటో డ్రైవర్లను పిలిచి వారికి తగు సూచనలు అందించారు. స్టాల్స్ ఎదురుగా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని యజమానులకు సూచించారు. బస్టాండ్ పరిశుభ్రంగా ఉండాలని నిరంతర పర్యవేక్షణ జరుగు తుందని అన్నారు. డిపో మేనేజర్ వెంట అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ ఆర్.వి. రావు ఉన్నారు.

## ఉత్సాహభరితంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**గాయత్రి దేవి రూపంలో వాసవి అమ్మవారు**

**108 మంది సుమంగళి స్త్రీలచే కుంకుమ పూజలు**

అశ్వరావుపేట రూరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రం అశ్వరావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 50వ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం భక్తులకు అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో 108 మంది సుమంగళి స్త్రీలచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు అభిషేకాలు అలంకరణలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో మహిళలు పలు రకాల



పూలతో ఆకర్షనీయంగా తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి ప్రదర్శనగా ఉంచారు. వాటిని ఒకే చోట ఉంచి వాటి చుట్టూ ఆడి పాడారు. ఆకర్షణీయమైన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు అదే విధంగా పట్టణంలోని రామాలయంలో గౌడ బజార్లో నందమూరి కాలనీలో డ్రైవర్స్ కాలనీలో , మండలంలోని వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న వనదుర్గాంబిక ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల వద్ద అమ్మవార్లకు విశేషమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు,